



Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 282 | సోమవారం 27 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## కేంద్ర ప్రభుత్వం లెక్క తప్పింది

- విఫలమైన 'సావరిన్ గోల్డ్ బాండ్' పథకం
- బంగారం ధరల పెరుగుదలపై తప్పిన అంచనా
- ప్రభుత్వంపై రూ.2.2 లక్షల కోట్ల ఆర్థిక భారం
- మోడీ సర్కారు అనాలోచిత నిర్ణయాలు
- తర్వాత వచ్చే ప్రభుత్వాలపై పడనున్న భారాలు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎలాంటి ముందు చూపూ లేకుండా తీసుకొచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్ (ఎస్‌జీబీ) పథకం పూర్తిగా విఫలమైంది. బంగారం ధరల పెరుగుదలపై తప్పు అంచనాలు, సరైన సమయానికి తగిన మార్పులు చేయకపోవడం వల్ల ఇప్పుడు ఇది ప్రభుత్వానికి పెను ఆర్థిక భారంగా మారింది. ఆ తర్వాత ఇది తదుపరి ప్రభుత్వాలపై పడనుంది.

- మిగతా 2లో..






# ఇండో-ఇరాన్‌ది పేగు బంధం!!

**-విదేశీ దౌత్యవేత్త డాక్టర్ అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహీ..**

ఇండో, ఇరాన్ మైత్రి బంధం అజేయమైనదని, ఇరు దేశాలు ఒకే తల్లి గర్భంనుంచి జన్మించిన కవలలని, ఇరాన్ దౌత్యవేత్త, ఆదేశ సుప్రీం లీడర్ అధికార ప్రతినిధి డాక్టర్ అబ్దుల్ మజీద హకీమ్ ఇలాహీ అన్నారు. శతాబ్దాలుగా పెనవేసుక పోయిన పేగుబంధాన్ని ఏ దుష్ట శక్తి విడదీయలేదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశ్వశాంతి కోరుతూ దక్షిణాది రాష్ట్రాల పర్యటనలో భాగంగా, ఆంధ్ర రాష్ట్రంలోని పలు పట్టణాలు, నగరాల్లో నిర్వహించిన శాంతి సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయవాడలో నిర్వహించిన ఆత్మీయ కలయికను పురస్కరించుకొని 'సూర్య-వాస్తవం' ప్రత్యేక ప్రతినిధితో డాక్టర్ మజీద్ ఇలాహీ సంభాషించారు. అమెరికా,ఇజ్రాయిల్ భీకర యుద్ధ నేపథ్యంలో.. నెలకొన్న తాజా పరిణామాలతో పాటు, తమ దేశ విదేశాంగ విధానం,భారత్‌తో ప్రాచీన మైత్రి బంధాలపై ఆయన పలు ఆసక్తికర అంశాలు వెల్లడించారు.

- ఇరుదేశాలు ఒకే తల్లి ముద్దు బిడ్డలు..
- భారత్ మైత్రి బంధానికి ఇరాన్ ఫిదా..
- కానుకగా చాంబహార్ పోర్టు అప్పగింత..
- ఆత్మగౌరవం కోసమే ధర్మ పోరాటం..
- ప్రపంచ శాంతికి 'ఇరాన్ ఆత్మాహుతి' ..
- 'డాలర్ ' ధన దాహమే యుద్ధోన్మాదం..
- 'అలీన' మైత్రి బంధంతోనే విశ్వశాంతి ..

మహమ్మద్ షఫీ అహ్మద్..
సూర్య-వాస్తవం ప్రత్యేక ప్రతినిధి



దక్షిణాది రాష్ట్రాల్లో శాంతి పర్యటనలో భాగంగా ఇరాన్ విదేశాంగ ప్రతినిధి, భారత దేశ దౌత్య వేత్త డాక్టర్ అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహీ సూర్య-వాస్తవం ప్రత్యేక ప్రతినిధితో జరిపిన సంభాషణలో.. యుద్ధం నేపథ్యం,వర్తమాన అంశాలతో పాటు,భారత్ ఇరాన్ మైత్రికి సంబంధించి పలు ఆసక్తికర అంశాలు వెల్లడించారు. ప్రధానంగా తన శాంతి పర్యటనలో భారత్-ఇరాన్ స్నేహ బంధాలకే ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

**భారత్, ఇరాన్‌లు ఒకే తల్లి బిడ్డలు:**

ఇండో,ఇరాన్ ప్రాచీన మైత్రి సంబంధాల విషయమై ఆయన ఉద్వేగంగా మాట్లాడారు. ఇరు దేశాల మైత్రిబంధం అంత్యత గాఢమైనదే కాక వేల ఏళ్ల ప్రాచీన మైనదని గుర్తు చేశారు. ఇరుదేశాలు యురేషియా సాంస్కృతిక వారసులన్నారు. భారత్ బాంధవ్యం తమకు అమూల్యమైనదని, శాతాబ్దాల క్రితమే తమ దేశం, అంత్యక కీలకమైన చాంబహార్ పోర్టును బేషరుతుగా భారత్‌కు అప్పగించిందని గుర్తు చేశారు. ఇరు దేశాల వేల ఏళ్ల స్నేహ బంధాన్ని సామ్రాజ్య వాద దుష్ట శక్తులు విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. విద్వేష శక్తులు కుట్రలెన్ని పన్నినా.. ఇరు దేశాల మైత్రి బంధం ఏ మాత్రం చెక్కు చెదరదని, ఇరు దేశాల సాంస్కృతిక,ఆధ్యాత్మిక వారసత్వం ఆ మైత్రి బంధాన్ని చిరకాలం కాపాడుకుంటుందన్నారు. తమ దేశం భీకర యుద్ధంలో సతమతమవుతున్నా.. భారత ప్రజల ప్రయోజనాలకే తాము పెద్దపీట వేశామని, ఇంధనం, వాయు సరఫరాకు నిరాటంకంగా అనుమతించామన్నారు. తీవ్రమైన సంక్షోభంలోనూ తమ దేశం చూపిన చొరవకు,

- మిగతా 2లో..



## పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ అరాచకం

**- కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం


పశ్చిమ బెంగాల్ లో తృణమూల్ కాంగ్రెస్ గూండాలు ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దేబ్దీప్ ఛటర్జీని దారుణంగా హతమర్చారు. ఈ హత్యా ఘటనను కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆదివారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా భారతదేశ అహింసా సంప్రదాయాన్ని మలినం చేసే ఈ రాజకీయాలకు తమ పార్టీ తలొగ్గదని ఆయన అన్నారు. దేబ్దీప్ మరణంతో తీవ్ర దు:ఖంలో ఉన్న ఆయన కుటుంబ సభ్యులకు రాహుల్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## రేపటి కల్లా పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు కనిపించకూడదు

- సీఎం చంద్రబాబు
- ఏపీలో పలు చోట్ల ఇంధన కొరత... పెట్రోల్ బంకుల మూసివేత
- ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్
- కంపెనీల అనుమతులపై పునరాలోచన చేయాల్సి వస్తుందని వార్నింగ్



అమరావతి - సూర్య వాస్తవం

సోమవారం నుంచి రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపించడానికి వీల్లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయిల్ కంపెనీలకు స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగా ప్రజలను, ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తే కంపెనీల అనుమతులపై పునరాలోచన చేయాల్సి వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరతపై ఆదివారం తన క్యాంపు కార్యాలయం నుంచి అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజల నిత్యావసరాలైన పెట్రోల్, డీజిల్ సరఫరాలో బాధ్యతారహితంగా వ్యవహరిస్తే సహించేది లేదని సీఎం తేల్చి చెప్పారు. రిటైల్ ఔట్‌లెట్లకు క్రెడిట్ నిలిపివేసి, సరఫరా ఆపడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నయారా, రిలయన్స్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు సరఫరా నిలిపివేయడంతో సమస్య తీవ్రమైందని అధికారులు సీఎంకు వివరించారు. దీనికి తోడు

- మిగతా 2లో..

## ఆ ఎంపీలపై అనర్హత వేటు వేయండి

**- రాజ్యసభ చైర్మెన్‌కు ఆప్ వినతి**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

పార్టీ ఫిరాయింపులకు పాల్పడి బీజేపీలో చేరిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది.



## అద్భుతంగా 'ప్రజావాణి

**- తెలంగాణస సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్- సూర్య వాస్తవం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మరుసటి రోజు (08.12.2023) మహాత్మ జ్యోతి భాపూలే

- మిగతా 2లో..



## రాష్ట్రంలో తొలి విడత జనగణన ప్రారంభం

- వివరాలు నమోదు చేసుకున్న గవర్నర్, సీఎం
- మార్చి 10 వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్‌కు అవకాశం

హైదరాబాద్- సూర్య వాస్తవం

రాష్ట్రంలో జనగణన-2027 తొలివిడత ప్రారంభమైంది. గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ కే.రామకృష్ణరావు తదితరులు ఆదివారం సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వీయ గణన) చేసుకున్నారు. అధికారుల సమక్షంలో గవర్నర్ జనగణన నమోదు చేసుకున్నారు. తెలంగాణ జనగణన డైరెక్టర్ భారతి హొళికెరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ సమక్షంలో సీఎం 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' ప్రక్రియ పూర్తి చేశారు. అధికార వెబ్‌సైట్‌లో ఆయన వివరాలు నమోదు చేసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రుల నివాస సముదాయంలో, సీఎస్ రామకృష్ణారావు సచివాలయంలో తన వివరాలను నమోదు చేసుకున్నారు. తొలి విడత జనగణనలో భాగంగా మార్చి 26 నుంచి ఏప్రిల్ 10 వరకు డిజిటల్ విధానంలో స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునేందుకు రాష్ట్ర ప్రజలకు అవకావం కల్పించారు.

- మిగతా 2లో..

# పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ అరాచకం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ లో పోస్టు చేశారు. ఈ సందర్భంగా రాహుల్ 'నేడు పశ్చిమ బెంగాల్ లో ఉన్నది ప్రజాస్వామ్యం కాదు. ఇప్పటికీ టిఎంసి భయోత్పాత పాలన కొనసాగుతోంది. ఓట్లు వేసిన తర్వాత బెదిరించడం, దాడి చేయడం, ప్రతిపక్షాల గొంతును నొక్కేయడం ఇదే టిఎంసికి ప్రధాన లక్షణంగా మారింది అని రాహుల్ ఎక్స్ పోస్టులో త్రీవంగా ఆరోపించారు. 'మేము కూడా మా కార్మికులను కోల్పోయాము, అయినప్పటికీ మేము ఎల్లప్పుడూ అహింసా మార్గాన్ని, రాజ్యాంగాన్నే ఎంచుకున్నాము. ఇదే మా వారసత్వం, ఇదే మా సంకల్పం. దోషులందరినీ తక్షణమే అరెస్టు చేయాలి- అని రాహుల్ ఎక్స్ పోస్టులో టిఎంసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే దేబ్దీప్ కుటుంబానికి పూర్తి భద్రత, నష్టపరిమారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశ అహింసా సంప్రదాయాన్ని మలినం చేసే ఇలాంటి రాజకీయాలకు మేము తలవంచబోము. న్యాయం జరుగుతుంది అని రాహుల్ అన్నారు.

# రాష్ట్రంలో తొలి విడత జనగణన ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

**కుటుంబ వివరాలు నమోదు చేసుకోండి**

**రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం పిలుపు**

పౌరులంతా తమ కుటుంబ వివరాలను సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానంలో నమోదు చేసుకోవాలని గవర్నర్, సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఖచ్చితమైన, సమగ్రమైన జనాభా లెక్కల కోసం ప్రతి కుటుంబం భాగస్వామ్యం అత్యంత కీలకమనీ, ఏ ఒక్క ఇల్లూ లెక్కల్లోంచి తప్పిపోకూడదని వారు స్పష్టం చేశారు. 2027 సెన్సస్ కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఆన్‌లైన్ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, దేశ ప్రగతికి తోడ్పడే బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ స్వీయ గణన ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.

2027 జనగణన కీ పాయింట్స్

**మొదటి విడత:**

2026 ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు అవకాశం (సెల్ఫ్ ఎన్యూమరేషన్ )

మే 11 నుంచి 2026 జూన్ 9 వరకు (ఇండ్ల గణన)

**రెండో విడత:**

ఫిబ్రవరి 9 నుంచి, 2027 ఫిబ్రవరి 28 వరకు( జనాభా సేకరణ)

2027 ఫిబ్రవరి 28న (ఇండ్లు లేని వారి వివరాలు సేకరిస్తారు)

# రేపటి కల్లా పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు కనిపించకూడదు

(మొదటిపేజీ తరువాయి)

వరికోతలు, అగ్రి, ఆక్వా రంగాల నుంచి డీజిల్‌కు డిమాండ్ పెరగడం కూడా కొరతకు కారణమైంది. మూడు రోజుల క్రితమే సమస్యను గుర్తించినా ఎందుకు తక్షణ చర్యలు తీసుకోలేదని కంపెనీల ప్రతినిధులను సీఎం ప్రశ్నించారు. నివేదికలు కాదు, ఫలితాలు చూపించాలని ఆదేశించారు. ఈ సమస్యను తక్షణం చక్కదిద్దేందుకు ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్, కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లోనూ బ్లాక్ మార్కెట్ అమ్మకాలు జరగకూడదని, రైతులకు ఇబ్బంది లేకుండా కూపన్ విధానంపై ఆలోచించాలని అధికారులకు సూచించారు. సరఫరాను వెంటనే సాధారణ స్థితికి తీసుకురావాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని చంద్రబాబు మరోసారి హెచ్చరించారు.

# ఆ ఎంపీలపై అనర్హత వేటు వేయండి

(మొదటిపేజీః తరువాయి)

ఈ మేరకు రాజ్యసభ చైర్మెన్ సీపీ రాధా కృష్ణన్‌కు ఆప్ సీనియర్ నేత సంజరు సింగ్ వినతిపత్రం సమ ర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంపీల చర్యలు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని నిబంధనలకు విరుద్ధమన్నారు. ఎంపీల ఫిరాయింపులు ప్రజా తీర్పునకు ద్రోహం చేయడమే కాకుండా రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ముఖ్యంగా ఫిరాయింపులకు పాల్పడిన వారిలో ఆరుగురు పంజాబ్ నుంచి ఆప్ టిక్కెట్టుపై ఎన్నికయ్యారని తెలిపారు. ఇప్పుడు పార్టీ ఫిరాయించి బీజేపీలో చేరడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆక్షేపించారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు వారి సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందిగా రాజ్యసభ చైర్మెన్‌ను కోరినట్టు చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీకి శుక్రవారం గట్టి దెబ్బ తగిలింది. పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలోకి ఫిరాయించారు. రాఘవ్ చద్దా, అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్, హర్భజన్ సింగ్, రాజేంద్ర గుప్తా, విక్రమ్ సాహ్ని, స్వాతి మలివాల్‌లు బీజేపీలో విలీనమైనట్టు ప్రకటించారు. కేజ్రీవాల్ పార్టీ ఏ సిద్ధాంతాల తో మొదలైందో ఆ సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చిందని వారు ఆరోపించారు. తమ విలీనాన్ని సమర్థించుకుంటూ మూడింట రెండువంతుల మంది మరో పార్టీలో విలీనమయ్యేందుకు రాజ్యాంగ నిబంధన అనుమతిస్తుందని రాఘవ్ చద్దా చెప్పారు. రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీకి పది మంది సభ్యులుండగా అవసరమైన దానికంటే ఎక్కువ మంది సభ్యులు తమ గ్రూప్‌లో ఉన్నట్టు తెలిపారు. అయితే ఈ వాదనను సంజరు సింగ్ తోసిపుచ్చారు. సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సహా పలువురు రాజ్యాంగ నిపుణులను తాము సంప్రదించామని, చట్టప్రకారం ఆప్ నుంచి ఫిరాయించిన ఎంపీలు అనర్హతకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు.

# ఇండో-ఇరాన్‌ది పేగు బంధం !!

(మొదటిపేజీ తరువాయి)

భారత ప్రజలు అదే స్థాయిలో తమ దేశాన్ని ఆదరిస్తున్నారని,తమ ధర్మయుద్ధానికి భారత ప్రజలు తెలుపుతున్న సంఘీభావానికి తాము ఎంతో ముగ్ధులమయ్యామన్నారు. ఇరు దేశాల బాంధవ్యాలు ఇలానే కొనసాగాలని ఆకాంక్షించారు.



ఇరానీ దౌత్యవేత్త డాక్టర్ అబ్దుల్ మజీద్ ఆత్మీయ కలయిక సందర్భంగా విజయవాడ ప్రతినిథులు .. మీర్ హుస్సేన్ , సూఫీ బాబా అల్తాఫ్ రజా, మునీర్ అహ్మద్, ముక్తార్ అలీ తదితరులు..

**విశ్వ శాంతి స్థాపనకే ఇరాన్ ధర్మ పోరాటం:**

ఇరాన్ దేశం వాస్తవానికి యుద్ధాన్ని కోరుకోవడం లేదని.. తమ దేశం కావాలని కయ్యానికి ఎప్పుడూ, ఎన్నడూ ఏదేశంపై కాలు దువ్వలేదన్నారు. అమెరికా డాలర్ ధనదాహం విశ్వశాంతికి పెనుముప్పుగా మారిందని,అగ్రరాజ్యమనే అహంకారంతో అమెరికా ప్రపంచ దేశాలపై యుద్ధం రుద్ది, ఆయా దేశాలను బానిసలుగా చేసి ఆడిస్తుందన్నారు. 50 బలహీన దేశాల కలయికతో యు.ఎస్.ఏ.(యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా) సమాఖ్యగా 200 ఏళ్ల క్రితం ఏర్పడిందన్నారు. బలహీన దేశాల ఐక్య కలయిక అమెరికా.. 5 వేల ఏళ్ల ప్రాచీన చరిత్ర గల తమ దేశ అస్థిత్వాన్ని కాలరాసే దుస్సాహసం చేస్తుందన్నారు. జియోనిస్టు దేశాల ఆ కల ఎన్నటికీ నెరవేరదన్నారు. ఇతర దేశాల మాదిరిగా తమ దేశాన్ని వంచడం అసాధ్యమని ' అమెరికా,ఇజ్రాయిల్' దేశాలు అనుభవపూర్వకంగా తెలుసుకున్నాయన్నారు. ఇప్పటికీ సీజ్‌ఫైర్ దశలోనే..తమ శత్రుదేశాలు గుణపాఠం నేర్చుకొని, శాశ్వతంగా యుద్ధ విరమణకు అంగీకరించాలన్నారు.

**డాలర్ అహంకారానికి భంగపాటు తప్పదు**

జియోనిస్టు అమెరికా దేశం అంతర్జాతీయ వాణిజ్య ఆధిపత్యం కోసం డాలర్‌ను బలవంతంగా ప్రపంచ దేశాలపై రుద్దడం మానుకోవాలని తమ దేశం బలంగా అభిప్రాయ పడుతుందని డాక్టర్ అబ్దుల్ మజీది ఇలాహి అన్నారు. డాలర్ పెత్తనాన్ని ప్రపంచ దేశాలపై రుద్దితే సహించే రోజులు పోయాయని..ప్రస్తుతం తమదేశంతో జరుగుతున్న యుద్ధ నేపథ్యం అమెరికా ఆధిపత్యానికి సవాలు విసురుతుందన్నారు. రానున్న రోజుల్లో ఈ పరిణామాలపై కాలం సమాధానం చెప్పనుందని, అగ్రవాదానికి భంగపాటు తప్పదని రుజువవు తుందన్నారు. యుద్ధాలను సృష్టించి విశ్వ శాంతిని అస్థిర పరిస్తే .. ఇరాన్ దేశం ఎంత మాత్రం సహించదని.. అదే స్థాయిలో తిరిగి గుణపాఠం నేర్పేవరకు తాము ధర్మయుద్ధం కొనసాగిస్తామన్నారు. ప్రపంచ దేశాలు కూడా తమ దేశం మాదిరిగా డాలర్ పెత్తతనాన్ని ప్రశ్నించడం ఆరంభించాలని.. డాలర్ అహంకారాన్ని అంతం చేస్తేనే ప్రపంచ శాంతికి మార్గం సుగమ మవుతందన్నారు. విశ్వశాంతి స్థాపనకు తమ దేశం,తమ పౌరులు వీరోచిత పోరాటాలు చేస్తున్నారని, రణమో, మరణమో తేల్చుకొని.. మడమ తిప్పని బలిదానాలకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రపంచ దేశాలు తమ ధర్మ యుద్ధానికి బాసటగా నిలవాలన్నారు.

**ఇరాన్ ధర్మ పోరాటానికి విశ్వసమాజం ఆమోదం :**

ప్రపంచ దేశాల ప్రజలందరితో పాటు,అరబ్బు దేశాల ప్రజలు తమ న్యాయ పోరాటాన్ని గుర్తించాయని, ప్రపంచ శాంతికి తమ దేశం(ఇరాన్) తమ ప్రజలు ఆత్మాహుతికి సిద్ధ పడటాన్ని ప్రశంసిస్తున్నాయన్నారు. తమ దేశ సార్వభౌమత్వాన్ని,అస్థిత్వాన్ని, ఉనికిని పరిరక్షించుకునేందుకు తాము కొనసాగిస్తున్న ధర్మ యుద్ధానికి విశ్వమంతా జేజేలు పలుకుతుందన్నారు. అమెరికా,ఇజ్రాయిల్ వంటి జియోనిస్టు దేశాల లక్షలాది ప్రజలు, ప్రపంచ శాంతికి మద్దతుగా ప్రదర్శనలు, మానవహారాలు నిర్వహిస్తూ.. తమ దేశానికి సంఘీభావ సందేశాన్ని చాటుతున్నారన్నారు. విశ్వశాంతికి ఆదేశాల ప్రజలు బాసటగా నిలుస్తూ మానవ మారణ హెూమాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు. విశ్వ మానవ సమాజ మంతా శాంతి,సుస్థిరతలే కోరుకుంటుందని, అశాంతి అలజడిని ఏమాత్రం సహించదన్నారు. ఇదివరకటి ప్రపంచ యుద్ధాల మారణ హెూమం, మానవ మనుగడపై తీవ్ర ప్రభావాన్ని,&దారుణమైన దుష్ఫలితాలను చూపాయన్నారు.

**యుద్ధోన్మాదం ఆమోదయోగ్యం కాదు:**

యుద్ధోన్మాదం తమ దేశం,తమ ప్రజల నైజంలో లేదన్నారు. వేల ఏళ్లుగా తమ దేశ సంస్కృతి, సంప్రదాయం శాంతి, ప్రేమ,సోదర భావంతో ముడిపడి ఉందని విశ్వమానవ సౌభ్రాతృత్వానికి తమ దేశం అతి ప్రాచీన చిరునామాగా నిలిచిందన్నారు. అత్యున్నత నాగరికత, ప్రగతి వికాసాలు చవిచూస్తున్న ఆధునిక సమాజంలో ' యుద్ధోన్మాదం' అశాంతి,అలజడి ఏమాత్రం ఆమోద యోగ్యం కాదన్నారు. విశ్వ మానవ సమాజం యుద్ధాన్ని అన్ని రూపాల్లోనూ,అన్నీ మార్గాల్లోనూ నిలువరించాలన్నారు. ప్రపంచ మనుగడకు విశ్వశాంతికి పొంచి ఉన్న పెనుముప్పును అంతర్జాతీయ సమాజం ప్రస్తుతం అన్నీ కోణాల్లో విశ్లేషిస్తుందని, నిజా,నిజాలు గుర్తిస్తూ వాస్తవాలను నిగ్గుతేలుస్తుంద న్నారు. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం తమ దేశాన్ని , ప్రపంచ దేశాల తరపున ధర్మ యుద్ధానికి పురిగొల్పిందన్నారు.

శాంతి, సహనం, సామరస్యం, ప్రేమ, కరుణ, విశ్వ మానవ సౌభ్రాతృత్వం పునాదిగా వేల ఏళ్ల సుస్థిర చరిత్ర కల్గిన తమ దేశం.. ధర్మం పోరాటంలో విజేతగా నిలిచి ప్రపంచ దేశాల్లో శాంతి, సుస్థిరతల స్థాపనకు తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తుందన్నారు. జియోనిస్టు దేశాల సామ్రాజ్య కాంక్ష ,వాణిజ్య ఆధిపత్యం విశ్వశాంతికి విఘాతమనే వాస్తవాన్ని ప్రపంచ దేశాలు ఇకనైనా గుర్తించాలని.. డాక్టర్ అబ్దుల్ మజీదీ ఇలాహీ విజ్ఞప్తి చేశారు. 'డాలర్' ధన దాహం, అమెరికా అగ్రవాదం.. దేశాల మనుగడకు, ప్రపంచ శాంతికి తీవ్ర ముప్పని, విశ్వ మానవ చైతన్యం ద్వారా మత్రమే ఈ ముప్పును అధిగమించగలమన్నారు. విశ్వ శాంతికి అంతర్జాతీయ సమాజం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల న్నారు. తద్వారా ప్రపంచ దేశాలు తమ దేశ సుస్థితరతను, సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# కేంద్ర ప్రభుత్వం లెక్క తప్పింది

(మొదటిపేజీ తరువాయి)

**ఆదిలోనే ఆదరణ కరువు**

2015 నవంబర్‌లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సావరిన్ గోల్డ్ బాండ్ (ఎస్‌జీబీ) పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రజలు భౌతిక బంగారం కొనుగోలు చేయకుండా, బదులుగా బాండ్లలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. దీని ద్వారా దేశానికి వచ్చే బంగారం దిగుమతులను తగ్గించడం కూడా దీని ఉద్దేశం. అయితే ప్రారంభంలో ఈ పథకానికి పెద్దగా స్పందన రాలేదు. మొదటి 20 నెలల్లో 14 టన్నుల బంగారానికి సమానమైన రూ.4,769 కోట్లు మాత్రమే ప్రభుత్వం సేకరించగలిగింది. ఇది ప్రభుత్వం నిర్ణయించుకున్న రూ.25 వేల కోట్ల లక్ష్యం కంటే చాలా తక్కువ కావటం గమనార్హం. 2015-2020 మధ్య కేవలం 31 టన్నుల బంగారం సమానంగా మాత్రమే పెట్టుబడులు వచ్చాయి. కానీ 2020 తర్వాత పరిస్థితి పూర్తిగా మారింది. బంగారం ధరలు ఒక్కసారిగా పెరగ డంతో... ఎస్‌జీబీలపై పెట్టుబడులు భారీగా పెరిగాయి.

**అనూహ్యంగా పెరిగిన బంగారం ధరలు.. కేంద్రంపై భారం**

ఈ పథకం ప్రకారం పెట్టుబడిదారులకు బంగారం ధరల పెరుగుదలతోపాటు 2.5 శాతం వడ్డీ కూడా ఇవ్వాలి. కానీ బంగారం ధరలు అనూహ్యంగా పెరగడంతో ప్రభుత్వంపై చెల్లింపుల భారం కూడా పెరిగింది. 2025-26 నాటికి ఈ భారం రూ.2.2 లక్షల కోట్లకు చేరాయి. ఇది ప్రభుత్వానికి భారీ ఆర్థిక ఒత్తిడిగా మారింది.

**సమయానికి నిధుల కేటాయింపులేవి?**

ఇక భవిష్యత్ చెల్లింపుల కోసం తగిన నిధులు ముందుగానే కేటాయించకపోవడం మరో సమస్య. 'గోల్డ్ రిజర్వ్ ఫండ్' అనే నిధికి చాలా తక్కువ మొత్తాలు మాత్రమే కేటాయించడంతో.. వాస్తవ చెల్లింపులకు సరిపడా డబ్బు నిల్వ కాలేదు. గార్గ్ సూచన ప్రకారం.. ప్రభుత్వం సేకరించిన డబ్బుతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వారా నిజమైన బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచితే, ఈ సమస్య తగ్గేది. అప్పుడు బంగారం ధరలు పెరిగినా, అదే బంగారాన్ని అమ్మి బాండ్లను చెల్లించవచ్చు

**తదుపరి ప్రభుత్వాలకు తప్పని తిప్పలు**

ఈ పథకం వల్ల వచ్చిన ఆర్థిక భారం భవిష్యత్ ప్రభుత్వాలపై పడే అవకాశం ఉంది. ముఖ్యంగా 2029 తర్వాత పెద్ద మొత్తంలో బాండ్ల చెల్లింపులు రావాల్సి ఉంది. సరైన ప్రణాళిక, ముందస్తు అంచనాలు, సమయానికి తగిన మార్పులు లేకపోవడం కారణంగానే ప్రభుత్వానికి పెద్ద ఆర్థిక సవాలుగా మారాయి. భవిష్యత్తులో ఇలాంటి పథకాలను మరింత జాగ్రత్తగా రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు

**మోడీ సర్కారు నిర్లక్ష్యం**

ప్రభుత్వం బంగారం ధరల చరిత్రను సరిగ్గా విశ్లేషించలేదనీ, దాని కారణంగానే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని మాజీ ఆర్థిక కార్యదర్శి గార్గ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో బంగారం ధరలు వేగంగా పెరిగిన సందర్భాలున్నప్పటికీ.. కేంద్రం వాటిని పట్టించుకోకుండా ఈ పథకాన్ని రూపొందించిందని అన్నారు. సమస్యలు కనిపించిన తర్వాత కూడా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోలేదు. 2020 తర్వాత బంగారం ధరలు పెరుగుతున్నప్పటికీ.. ఎస్‌జీబీలను కొనసాగించడం వల్ల చెల్లించాల్సిన మొత్తం చాలా పెరిగింది. చివరకు 2024-25లో ఈ పథకాన్ని కేంద్రం అకస్మాత్తుగా నిలిపివేసింది. అప్పటికి ప్రభుత్వం 147 టన్నుల బంగారంతో సమానమైన రూ.70వేల కోట్ల మొత్తాన్ని ఎస్‌జీబీలో కలెక్ట్ చేసింది.

# అద్భుతంగా ప్రజావాణి

(మొదటిపేజీ తరువాయి)

ప్రజాభవన్‌లో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ప్రతి మంగళవారం 'సిఎం ప్రజావాణి' కార్యక్రమం అద్భుతం గా కొనసాగుతోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని విభాగాలకు చెందిన అధికారులు అక్కడికక్కడే ప్రజలు ఇచ్చే అర్జీలను, దరఖాస్తులను స్వీకరించి వేగవంతంగా వాటిని పరిష్కరించే చర్యలు చేపడుతున్నారని అన్నారు. ప్రస్తుతం కలెక్టర్ల అధ్వర్యంలో జిల్లాలో ప్రతివారం ప్రజావాణి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసిహెచ్‌ఆర్‌డిలో నిర్వహించిన సిఎం ప్రజావాణి కార్యక్రమంపై సిఎం సమీక్షించారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలన్నారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని ఆయన సూచించారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సిఎం అన్నారు. ప్రతి స్థాయిలో ప్రజావాణి కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.



## పామిడి పంచాయితీలో వసూల్ రాజా

**పామిడి– సూర్య వాస్తవం**

పామిడి పంచాయతీ కార్యాలయాల్లో అవినీతి, పనుల కోసం వసూళ్లు ( జరుగుతున్నాయనే ఆరోపణలు తరచుగా వినబడుతున్నాయి.కొందరు ఉద్యోగులు కోటరీగా ఏర్పడి, ప్రతి పనికి రేటు నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.నెల నెల ప్రభుత్వం తనకు ఇచ్చే వేతనం తో తన ఆశ చావక , అడ్డదారిలో సొమ్ము చేసుకోవాలని దురాలోచనతో, ఏం చేసినా తనకు అనుకూలంగా ఉంటూ సపోర్ట్ చేసే పై అధికారుల అండదండలతో, అధికారుల అండదండలవల్ల తనను అడిగే వారు లేరనే మొండి ధైర్యంతో, గ్రామపంచాయతీలో తనదైన శైలిలో వసూళ్ల దందా నడుపుతూ కీచక పర్వం సృష్టిస్తున్నాడు ఓ కిలాడి శానిటరీమేస్త్రి. ఊట బావిలో తవ్వే కొద్ది నీరు ఊరుతున్నట్టు గ్రామపంచాయతీలో తవ్వే కొద్ది రోజుకో కథనం బయటపడుతూ ప్రతినిత్యం వార్తల్లో నిలుస్తోంది. పంచాయతీలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎవరికి వారే యమున విహారే అన్న చందంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఏదైనా సమస్య వస్తే ఒకరికి ఒకరు అన్నట్టు అందరూ కలిసి సమస్యను భూస్థాపితం చేసే ప్రయత్నంలో నిజాలను కూడా భూస్థాపితం చేస్తూ వారి పబ్బం గడుపుతూ వారి జేబులు నింపుకుంటూ పంచాయతీ అభివృద్ధిని మాత్రం గాలికి వదిలేస్తూ ప్రజాభివృద్ధిని తుంగలో తొక్కుతున్నారు. పామిడి గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడ ఇళ్ల నిర్మాణం జరుగుతున్న ఈ సానిటరీ మేస్త్రి మొదట కన్నేసి ఎవరి అనుమతులతో గృహ నిర్మాణం చేస్తున్నారని బెదిరించడంతో ప్రారంభించి వారిని ఆఫీస్ దగ్గరికి రావాలంటూ పిలిపించి ఆఫీసులో తన ప్రత్యేక గదిలోకి తీసుకెళ్లి ఆఫీసులో లోపలికి వెళితే ఒక రేటు తన గదిలోకి వస్తే ఒకరేటు అంటూ రేటు ఫిక్స్ చేసుకొని, తనకు నచ్చినంత వసూలు చేస్తూ ప్రజలను పీడిస్తున్నారు. అంతా తెలిసిన అధికారులు వంత పాడుతున్నారు అంటే ఇందులో వారి భాగం ఎంత అనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. అధికారుల అండదండలు చూసుకొని రెచ్చిపోతున్నాడు అని గ్రామస్తులు సర్వత్ర విమర్శలు కురిపిస్తున్నారు. ఒకవేళ అదే నిజమైతే ఇందులో ఏ ఏ అధికారులు ఎంత మేరకు వసూలు చేస్తూ ప్రజలను పీడిస్తున్నారో వీరి ద్వారా ఇంకెంత మంది ప్రజలు నష్టపోవలసిన పరిస్థితి ఉందో అని గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకొని గాడి తప్పిన గ్రామపంచాయతీ అధికార యంత్రాంగాన్ని చక్కదిద్ది పామిడి గ్రామ ప్రజలకు ఉపకారం చేయాలని కోరుతున్నారు.

## నేడు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - జిల్లా కేంద్రం మదనపల్లి కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ చే అర్జీల స్వీకరణ



**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం:** ఈనెల 27న సోమవారం ఉదయం 10 గంటలకు రాయచోటి ఆర్డీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధ్యక్షతన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, రాయచోటి ఆర్డీవో, ఎస్ డి సి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని, డివిజన్ స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. లాగే మదనపల్లి జిల్లా కేంద్రం కలెక్టరేట్ నందు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని, జిల్లా అధికారులు అందరూ తప్పనిసరిగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొనాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.'ప్రజా వేదిక'ను ప్రజలకు మరింత చేరువ చేసే ఉద్దేశంతో, రాబోయే కొద్ది రోజుల్లో ప్రత్యేక ప్రజా వినతుల కార్యక్రమాలను మిగిలిన నియోజకవర్గాల న్నింటిలో కూడా నిర్వహించడం జరుగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.

# బీసీలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### " బీసీ గళం " విప్పిన వైసీపీ



**ఉరవకొండ – సూర్య వాస్తవం**

అనంతపురం లలిత కళాపరిషత్ లో జరిగిన బీసీ గళం సమావేశంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్ గౌడ్ మాట్లాడుతూ చదువుకు పేదరిక అడ్డు రాకూడదని ఒక సదుద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టి రాష్ట్రంలో పేద విద్యార్థులు ఇంజనీర్లుగా డాక్టర్లుగా తీర్చిదిద్దిన ఘనత అలాగే ఆరోగ్య శ్రీ పథకం చేపట్టి పేదలకు అండగా నిలిచిన ఘనత దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ది జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు ప్రజా సంకల్ప యాత్ర కోసం 3650 కిలోమీటర్లు సుదీర్ఘమైన పాదయాత్ర చేసి నేను విన్నాను నేనున్నానని ధైర్మిచ్చి బీసీలకు అగ్రతాంబూలం ఇచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ది ఈ రాష్ట్రంలో ఉన్న బీసీలు ఎస్సీలు ఎస్టీలు ఒక్కసారి ఆలోచించిచండి 2024లో అబద్దానికి ఓటు వేశారు అబద్ధం అంటే చంద్రబాబు నాయుడు ప్రతిసారి ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు నాయుడు అలాగే ఈ రాష్ట్రంలో నిజాయితీ అంటే జగన్మోహన్ రెడ్డి మనల్ని అక్కున చేర్చుకొని అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్న. అని అన్నారు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వైసీపీ ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ సెల్ అధ్యక్షులు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో సభాధ్యక్షుడు రమేష్ గౌడ్ పెద్దలు రామచంద్రారెడ్డి వేదికపై ఉన్న అన్ని జిల్లాల అధ్యక్షులకు నాయకులకు అభినందనలు ఇంత పెద్ద ఎత్తున బీసీ గళం సదస్సు విజయవంతం అవడం చాలా సంతోషకరం చంద్రబాబు నాయుడు చేసిన మోసాలకు వ్యతిరేకంగా బీసీలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ సదస్సు జరుపుకున్నాము జగన్మోహన్ రెడ్డి బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి మంచి పనులు చేసినటువంటి చరిత్ర జగన్మోహన్ రెడ్డి ది మంచి పనులు చేసినటువంటి వారి ఆశయాలను ఆకాంక్షలను ముందుకు తీసుకుపోవడంలో మన బీసీ సెల్ పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తూ సమయాభావం తక్కువగా ఉన్నందున నాయకులందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఇక్కడికి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు పాత్రికేయ మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శైలజ నాకు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రజలను దుర్మార్గమైన చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అత్యంత కష్టాలని నష్టాలని ఎదుర్కోవడం కోసం మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజల రక్షకుడిగా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు ప్రత్యేకించి బలహీన వర్గాలను కాపాడుకోవడం కోసం మన బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ యాదవ్ నాయకత్వాన మన జిల్లాలో జరుగుతున్న కార్యక్రమం చంద్రబాబు నాయుడు దశాబ్దాల కాలంగా బీసీల జీవితాల్లో ఎటువంటి మార్పు రాకుండా కేవలం బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా గుర్తించి అద్దం గడుపుకునే ప్రయత్నం చేశాడు రాజ్యాంగబద్ధంగా బడుగు బలహీన వర్గాలకు రక్షణ కల్పించే పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ అన్నారు.

రాష్ట్ర వైఎస్ఆర్సిపి పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్ యాదవ్ మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మాజీ మంత్రి అనంత వెంకట్రామిరెడ్డి తలారి రంగయ్య తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గోరంట్ల మాధవ్ శైలజనాథ్ జిల్లాల అధికార ప్రతినిధి సిపి వీరన్న జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్ గౌడ్ జంగా విజయలక్ష్మి మంగమ్మ అలాగే ఇతర నాయకులకు కార్యకర్తలకు ప్రతి బీసీ అన్నకు తమ్ముడికి అక్కకు చెల్లికి నా నమస్కారాలు బిసి అంటే జగన్ జగన్ అంటే బీసీ బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ క్యాస్ట్ అని నిరూపించారు దానికి ప్రతీక ఈ రమేష్ యాదవ్ సామాన్య కార్యకర్తను చట్టసభలు పంపించిన చట్ట సభలకు పంపించిన 25 మంత్రి పదవుల్లో 13 మంత్రి పదవులు బీసీలకు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది . ఇదే అనంతపురం వేదికగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని సభలు చేశారు సూపర్ సిక్స్ లో భాగంగా 20 లక్షల ఉద్యోగాలు లేకపోతే 3000 రూపాయలు నిరుద్యోగ భృతి అన్నారు ఆనాడు శాసనమండల సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అడిగా 20 లక్షల ఉద్యోగాలు అన్నారు ఎక్కడ అని కేవలం 15 వేల ఉద్యోగాలు ఇచ్చి పండగ చేసుకున్నారు ఈ వేదిక నుండి ఈరోజు మిమ్మల్ని నిలదీస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని నేను అడుగుతున్నా ఎక్కడ 20 లక్షల ఉద్యోగాలు అలాగే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 33 లక్షల పెన్షన్లను 66 లక్షలకు పెంచిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ది గెలిచిన రెండు సంవత్సరాలలో ఒక్కటంటే ఒక్కటి కూడా కొత్త పెన్షన్ ఇచ్చారా అని ఈ అనంతపురం వేదికగా ఈ పూటను నేను ప్రశ్నిస్తున్నాను అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు 4000 రూపాయలు పెన్షన్ అన్నది ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు ఇప్పటికీ ఇవ్వడం లేదు బయట చాలామంది నన్ను అడుగుతుంటారు మీకు 11 సీట్లు వచ్చాయి కదా అని నేను వారందరికీ ఒకటే చెప్పా మా నాయకుడు 11 నిమిషాల ముందు చెప్తే 1100 మంది 11 రోజులు ముందు చెప్తే 11 లక్షల మంది యువ కెరటాలు జగన్మోహన్ రెడ్డి వెంటనే నడవడానికి సిద్ధంగా ఉన్నారు అని అదే మీకు 160 బస్సులు పెడితే వేయ మందిని సమీకరించలేరు ఒక బీసీ బిడ్డ రమేష్ యాదవ్ మీటింగ్ పెడితే దాదాపు 5000 మంది వచ్చినారు ఇది మా నాయకుడి గొప్పతనం మనమందరం 2029 లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ చట్టసభల్లో పెంచాలని పిసి నాయకులు తక్కువగా ఉన్నారని గుర్తించి వైఎస్ఆర్సిపి పార్టీ రాజ్యసభలో 8 సీట్లు గాను నాలుగు సీట్లు బీసీలకు ఇచ్చిన మహానుభావుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అలాగే చట్టసభల్లో కూడా సగం సీట్లు బీసీలకు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది అదే చంద్రబాబు నాయుడు చూస్తే బీసీలు జడ్జిలుగా పనికిరారు అన్నాడు అలాగే కొన్ని ఏరియాలలో ఎస్సీలను తుపాకులతో కాల్చి కత్తులతో దాడి చేసి చంపి నిందితులకు ఇప్పటికీ శిక్ష పడలేదు బడుగు బలహీన మైనార్టీ వర్గాల పట్ల చంద్రబాబుకున్న వివక్షత మనం అర్థం చేసుకోవాలి నాకు ఈ అవకాశం ఇచ్చిన అందరికీ కృతజ్ఞతలు

తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సోదరుడు రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్ యాదవ్ జిల్లా బీసీల అధ్యక్షులు ప్రకాష్ గౌడ్ మాజీమంత్రి రామచంద్రారెడ్డి ఉరవకొండ మాజీ శాసనసభ్యులు విశ్వేశ్వర్ రెడ్డి అలాగే రాయలసీమ జిల్లాల అధ్యక్షులు వైఎస్ఆర్ సీపీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ ధన్యవాదములు బీసీ గళం సభ పెద్ద ఎత్తున విజయవంతం కావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది రాబోయే కాలంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి పీఠం ఎక్కించాలని ఈ సభ ముఖంగా కార్యకర్తలను నాయకులను కోరుకుంటున్నాను

జంకా విజయలక్ష్మి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలనా కాలం బీసీలకు ఒక స్వర్ణకాలంగా చెప్పుకోవచ్చు ఎందుకంటే అట్టడుగున ఉన్న బీసీల అందరిని అందలా నెక్కించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని చెప్పాలి అలాగే చేనేతలకు 24 వేల రూపాయలు ఇచ్చి ఆదుకున్నారు 2029 లో మనమందరం కలిసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందాం.

మాజీ మంత్రి ఆనంద వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల నుండి వచ్చిన వైఎస్ఆర్సిపి నాయకులకు రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీల అధ్యక్షుడు రమేష్ యాదవ్ నిర్వహించిన బీసీ గళం సదస్సుకు వచ్చిన రాయలసీమ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సమన్వయకర్తలకి నాయకులకు పాత్రికేయ మిత్రులకు అందరికీ నమస్కారాలు బిసి దళం సభ ముఖ్య ఉద్దేశం జగన్మోహన్ రెడ్డి సూచన మేరకు అనంతపురం పట్టణంలో జరుపుకుంటున్నాం మన రాష్ట్రంలో బీసీ బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్నారు ఇప్పుడు జరుగుతున్న రాజకీయ పరిణామాలు మనం గమనించాలి ఇవన్నీ చర్చించి ఒక అభిప్రాయానికి రావడానికి ఇక్కడ సభ జరుగుతున్నాము 2019లో ఏలూరులో బీసీ గర్జనని మన గలం వినిపించాము ఆరోజు బీసీలకు ప్రతి సంవత్సరము 15000 కోట్ల రూపాయలు అంటే ఐదు సంవత్సరాలకు 75 వేల కోట్ల ఖర్చు చేస్తామని చెప్పడం జరిగింది కానీ వైఎస్ఆర్సిపి పార్టీ ఐదు సంవత్సరాల కాలంలో 1,80,000 కోట్లు ఖర్చు చేసిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానిది. గతంలో ఎప్పుడూ కూడా బీసీలు ఇంత పెద్ద ఎత్తున ప్రాతినిధ్యం వహించలేదు అది కేవలం వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే జరిగింది.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అనంతపురంలో నిర్వహిస్తున్నటువంటి బీసీ గల సదస్సుకు రాయలసీమకు సంబంధించినటువంటి బీసీ నాయకులు కార్యకర్తలు రావడం చాలా శుభదినగా భావిస్తున్నాను రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షులు రమేష్ యాదవ్ జిల్లా బీసీ అధ్యక్షులు రమేష్ గౌడ్ కి అభినందనలు 2019 ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఏం చెప్పాడు తర్వాత ఏం చేశాడు ఐదు సంవత్సరాల కాలంలో బీసీల అభ్యున్నతికి ఏ విధంగా సహాయపడ్డాడు ఉదాహరణకు ఈ వేదిక మీద ముగ్గురు ఎమ్మెల్సీలు ఉంటే ముగ్గురు కూడా బీసీలు ఉన్నారు బీసీలు మా పార్టీ పట్టుకొమ్మలు అని చెప్పుకొని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయింది ఎప్పుడైనా బీసీల గురించి ఆలోచించాడా అని నేను అడుగుతున్నా బీసీలకు ఏమైనా న్యాయం చేశాడా అని నేను అడుగుతున్నా బీసీలకు గౌరవం గాని అధికారం గాని కల్పించే శక్తి ఒక్క జగన్మోహన్ రెడ్డికే ఉంది తప్ప వేరే ఎవరికీ లేదని నేను మీరందరినీ ఒక్కటే కోరుకుంటున్నా మీకోసం పాటుపడ్డ జగన్ మోహన్ రెడ్డిని బీసీ లందరూ ఏకతాటిపై కొచ్చి అండగా నిలవాలని కోరుకుంటున్నాను ఎన్నో రకాలుగా బీసీలకు మేలు చేసిన కుటుంబం వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం ఎంతోమంది డాక్టర్లు ఇంజనీర్లు పేద కుటుంబాల నుండి వచ్చారంటే అది రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ కారణం 2029లో జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మీకు మనవి చేసుకుంటున్నాను అన్నారు. బీసీ గళం సదస్సులో పాల్గొన్న ఇతర నాయకులు కూడా మాట్లాడారు..

## నేడు 26 మండలాల్లో వడగాలులు

**తాడేపల్లి – సూర్య వాస్తవం**

రాష్ట్రంలో సోమవారం 26 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. వడగాలులు, ఎండ తీవ్రత, ఉక్కపోత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ఇవడగాలులు వీచే మండలాలు(23)**

విజయనగరం జిల్లా: బాడంగి, బొబ్బిలి, బొండపల్లి, దత్తిరాజేరు, మెంటాడ, రామభద్రాపురం, తెర్లాం, వంగర

**మండలాలు**

పార్వతీపురంమన్యం జిల్లా: బలిజిపేట, గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కొమరాడ, కురుపాం, మక్కువ, పాచిపెంట, పాలకొండ, పార్వతీపురం, సాలూరు, సీతంపేట, సీతానగరం, వీరఘట్టం మండలాలు;

అల్లూరి జిల్లా: అనంతగిరి మండలాల్లో(23) తీవ్రవడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని వెల్లడించారు. విజయనగరం 8, మన్యం 1, అల్లూరి 2, పోలవరం 7, అనకాపల్లి 1, కాకినాడ 2, తూర్పుగోదావరి 2, ఏలూరు 1, మార్కాపురం 1, వైఎస్సార్ 1 మండలాల్లో (26) వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు.

ఆదివారం మార్కాపురం(జి) కంభంలో 44.7ళీజ, నంద్యాల(జి) ఆళ్లగడ్డలో 44.1ళీజ, వైస్సార్ కడప(జి) ఒంటిమిట్టలో 43.8ళీజ, కర్నూలు(జి) నగరడోన, పల్నాడు(జి) గురజాలలో 43.7ళీజ, నెల్లూరు(జి) కొమ్మిపాడులో 43.5ళీజ, అనంతపురం(జి) భట్టువానిపల్లిలో 43.4ళీజ, శ్రీసత్యసాయి(జి) బుక్కపట్నంలో 43.2ళీజ, తిరుపతి(జి) బేస్తపల్లిలో 43.1ళీజ, అన్నమయ్య(జి) నూలివీడులో 43ళీజ, ఎన్టీఆర్(జి) చందర్లపాడు, ప్రకాశం(జి) మొగిలిచెర్లలో 42ళీజ, అనకాపల్లి(జి) దేవరపల్లెలో 41.9 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు. 28 జిల్లాలకుగాను 16 జిల్లాల్లోని 198 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డైందని తెలిపారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపిలాంటివి ధరించాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలన్నారు. అదేవిధంగా కళ్ళ రక్షణ కోసం నాణ్యమైన సన్ గ్లాసెస్ ఉపయోగించాలన్నారు. గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదన్నారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.



### శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో
## వేలం పాల్గొనేవారు ఆధార్ తప్పనిసరి

**ఉరవకొండ - సూర్య వాస్తవం:** ఉరవకొండ మండలం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న బహిరంగ వేలం ఉదయం 11:00 గంటలకు. కలగలపు బియ్యం మరియు బేడల విక్రయ హక్కుల కోసం బహిరంగ వేలం. ఆలయ ఈవో రమేశ్ బాబు, ఆలయ ఛైర్మన్ రేగటి నాగరాజు, మరియు ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో ఈ ప్రక్రియ జరుగుతుంది. వేలంలో పాల్గొనాలనుకునే వారు తమ ఆధార్ కార్డు నకలు వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది.ఆసక్తి గల వారు నిర్ణీత సమయానికి దేవస్థానానికి చేరుకుని ఈ వేలంలో పాల్గొనవచ్చు అన్నారు.

## వివాహ సందడి వేడుకల్లో వైసిపి నాయకులు



**సింహాద్రిపురం సూర్య వాస్తవం:** సింహాద్రిపురం మండలం లోమడ గ్రామంలో ఆదివారం ప్రభు కుమార్ భాగ్యలక్ష్మి వివాహ సందడి కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పి ఏ విలేకర్ రవిశేఖర్ యాదవ్ , కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పి ఏ రాఘవ రెడ్డి, పవన్ చంద్రారెడ్డి,ఎన్.జనార్ధన్ రెడ్డి,హృషి కేశవరెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి,పి.వీర ప్రసాద్, రాజబాబు ఎమ్ పి టి సి,లక్షుమయ్య,లు ఆహ్వాదకరమైన వాతావరణంలో పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎస్వీ రచనలు అందిస్తూ వివాహ బంధం పవిత్రమైనదని తెలియజేశారు. అనంతరం వివాహ వేడుకల్లో పలువురితో ఆప్యాయంగా గడిపారు.

## పుట్టపర్తి లో వరప్రసాద్ కి సన్మానం



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల మాజీ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి సమీప బంధువు పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ ఓబులపతి ఆహ్వానం మేరకు ఆయన ఏర్పాటు చేసిన విందుకు హాజరు అయిన పులివెందుల మాజీ మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాస్ ,మాజీ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి ,ఈ సందర్భంగా ఇటీవల వైసీపీ రాష్ట్ర బీసీ విభాగ ఉపాధ్యక్షుడు గా పదవి పొందిన మున్సిపల్ మాజీ చైర్మన్ వల్లేపు వరప్రసాద్ ని దుశ్శాలువ తో సత్కరించిన పుట్టపర్తి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఓబులపతి,సత్యసాయి జిల్లా వైసీపీ ఆర్ ఎమ్ పి డాక్టర్ ల విభాగ జిల్లా కార్యదర్శి హనుమంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పులివెందుల వైసీపీ నాయకులు వేణు గోపాల్ యాదవ్,నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కార్తీక్, వైసీపీ నాయకుడు పాపయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## సతీష్ రెడ్డిపై విమర్శలు సబబు కాదు
### వైసిపి నేత హేమాద్రి రెడ్డి

**వేంపల్లె సూర్య వాస్తవం:** వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డిపై జిల్లా టిడిపి అధ్యక్షుడు భూపేష్ రెడ్డి విమర్శలు సబబు కాదని, వైసీపీ సీనియర్ నాయకుడు హేమాద్రి రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సతీష్ రెడ్డి పార్టీ మారాడని ఆరోపణలు చేస్తున్నారు.. మీ కుటుంబం ఎన్ని పార్టీలు మారిందో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. 2014లో వైసిపి బి ఫారం మీద గెలిచింది తమ బాబయ్ కాదా అని భూపేష్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ సతీష్ రెడ్డికీ ఏ పరిస్థితుల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చిందో ఆ పార్టీ నేతలకే తెలుసు అన్నారు. 2019లో టిడిపి ఓటమితో చంద్రబాబు, నేతలను అవమాన పరిచారని, దీంతో ఆ పార్టీకి సతీష్ రెడ్డి గుడ్ బై చెప్పారన్నారు. వైఎస్ జగన్, వైసిపి పట్ల ఆరోపణలు చేసే ముందు తమ ఫ్యామిలీకీ పెట్టిన బిక్ష గుర్తు లేదా అంటూ నిలదీశారు. ఇప్పటికైనా వైఎస్ కుటుంబం, సతీష్ రెడ్డి లపై నిరాదరణ ఆరోపణలు చేయడం మానుకోవాలని భూపేష్ రెడ్డికి ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామచంద్రారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.


## పామిడి లో ఘనంగా వాసవి జయంతి వేడుకలు





**పామిడి- సూర్య వాస్తవం:** ఆర్య వైశ్య సంఘం, యువజన సంఘం, మాతృ మండలి ఆధ్వర్యంలో వాసవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయం వేకువఝుము వాసవి కన్యాకపరమేశ్వరీ అమ్మవారి మూల విరాట్ అభిషేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహం ను పల్లకిలో ఉంచి శోభయమానంగా అలంకరణ చేసి 102కళశాలను మహిళలు కన్యలు తీసుకోని రాగా మేళ తలతో గ్రామోత్సవం చేశారు. నూతన పంచలోహ ప్రభావలి ని ఆవిష్కరణ చేశారు . అనంతరం ఆలయం లో 10వ తరగతి ఇంటర్ లో ఉత్తిర్నులైన విద్యార్థులను జ్ఞాపిక లతో సత్కరించారు. 12మంది కళశాలను గైకొన్న మహిళలను ఎంపిక చేసి ఒడిబియ్యం అందించారు. అనంతరం పూజలు మహా మంగళ హారతి గావించారు. అన్నసమారాధన గావించారుఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఉపేంద్ర, యువజన సంఘం అధ్యక్షులు సురభి శ్రీనివాసులు, మాతృ మండలి అధ్యక్షులు నాగ వల్లి ఆధ్వర్యంలో చేశారు.

### నంద్యాల జిల్లాలో
# పెట్రోల్, డీజిల్ కొరతను తీర్చండి



#### పెట్రోల్ బంకుల వద్ద తొక్కిసలాట జరగకుండా
### పోలీసు పహారా ఏర్పాటుచేయాలి
#### ఇలాగే కొనసాగితే నిత్యావసర వస్తువుల ధరలు
### ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది

### జిల్లా కలెక్టర్ కి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు
### డా. మద్దులేటి స్వామి బహిరంగ లేఖ

**నంద్యాల - సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజులుగా నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరత వల్ల సామాన్య ప్రజలు, రైతులు నరకయాతన అనుభవిస్తున్నారని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్‌కు ఒక బహిరంగ లేఖ రాశారు.ఈ సందర్భంగా ఆయన లేఖలో పేర్కొన్న ముఖ్యాంశాలు: స్తంభించిన రవాణా నంద్యాల పట్టణంతో పాటు డోన్, బనగానపల్లె, ఆళ్లగడ్డ, పాణ్యం, నందికొట్కూరు మరియు శ్రీశైలం నియోజకవర్గాల్లో మెజారిటీ బంకులు 'నో స్టాక్' బోర్డుల తో దర్శనమిస్తున్నాయి. గంటల తరబడి ఎండలో వేచి ఉన్నా ఇంధనం దొరకని పరిస్థితి నెలకొంది. సంక్షోభంలో రైతాంగం సాగు పనులకు డీజిల్ దొరక్క ట్రాక్టర్లు, మోటార్లు ఆగిపోయాయి. పండించిన పంటను మార్కెట్ కు తరలించలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అత్యవసర సేవలకు ఆటంకం అంబులెన్సులు, ఆటోలు నిలిచిపోవడంతో రోగులు, విద్యార్థులు తమ గమ్యస్థానాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. పెరుగుతున్న బ్లాక్ మార్కెట్ కొరతను ఆసరాగా చేసుకుని లీటర్ పెట్రోల్‌ను రూ. 200 వరకు విక్రయిస్తూ అక్రమార్కులు సామాన్యులను దోచుకుంటున్నారు. అధికారుల నిఘా లేకపోవడం వల్లే ఈ అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. ధరల పెరుగుదల భయం ఇంధన కొరత ఇలాగే కొనసాగితే రవాణా భారమై నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణ చర్యలు తీసుకోవాలిజిల్లా పరిపాలనా అధికారిగా కలెక్టర్ గారు వెంటనే చమురు సంస్థల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని, జిల్లాకు రావాల్సిన ఇంధన కోటాను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేయించాలని డా. మద్దులేటి స్వామి కోరారు. బంకుల వద్ద తొక్కిసలాట జరగకుండా పోలీసు పహారా ఏర్పాటు చేసి, పంపిణీని క్రమబద్ధీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా జనగణన పై అవగాహన -2కె రన్




### పచ్చ జెండా ఊపి ప్రారంభించిన ఆర్డీవో, కమిషనర్, ఎంఈఓ హజ్ కమిటీ డైరెక్టర్



**పులివెందుల సూర్య వాస్తవం:** భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న 'జనగణన-2027'పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆదివారం పులివెందుల పట్టణంలో భారీ 2కె రన్ కార్యక్రమాన్ని స్థానిక గాంధీ సర్కిల్ వద్ద ఆర్డీవో చిన్నయ్య ,కమిషనర్ ముని కుమార్, ఎంఈఓ హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా ల చేతుల మీదుగా పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ మరియు వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాలను గాంధీ సర్కిల్ నుండి పూల అంగళ్ల వరకు ఉత్సాహంగా కొనసాగింది.ఈ సందర్భంగా ఆర్డీవో పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జనగణన ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా స్వీయ గణన సెల్ఫ్ ఎన్మరేషన్ ఎనిమరేషన్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి పౌరుడు ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.రన్ ముగిసిన అనంతరం స్వీయ గణన పూర్తి చేసిన ప్రజలకు మరియు సిబ్బందికి ఆర్డీవో చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ మరియు హజ్ కమిటీ డైరెక్టర్ బాషా కలిసి మొక్కలను పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,రెవెన్యూ మరియు విద్యాశాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది,స్వయం సహాయక సంఘాల సభ్యులు, జనగణన ఫీల్డ్ ట్రైనర్లు, ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీజిల్,పెట్రోల్ కొరతను అరికట్టండి



**వేంపల్లె సూర్య వాస్తవం:** గత వారం రోజులుగా నియోజకవర్గంలో పెట్రోల్, డీజిల్ కొరతతో ప్రజా సరుకు రవాణా వాహనాలు అక్కడక్కడ నిలిచిపోతున్నాయని పెట్రోల్ డీజిల్ కొరత వల్ల నిత్యవసర సరుకుల ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉందని పులివెందుల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త(ఇన్‌చార్జ్)మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రభుత్వం ఒకవైపు చెపుతుంటే దానికి భిన్నంగా పెట్రోల్ బంకుల్లో డీజిల్ కొరతతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం కొరతను ఎందుకు నివారించలేకపోతుందని ప్రశ్నించారు. ప్రజలకు పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పారు. పెట్రోల్, డీజిల్ సరఫరా లేదని యుద్ధం పేరుతో ధరలు పెంచాలని చూస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం తక్షణమే పెట్రోల్ బంకులన్నీ తనిఖీ చేసి కృత్రిమ కొరత సష్టిస్తున్న బంకు యజమానులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. పెట్రోల్, డీజిల్ కొరత వల్ల రవాణా రంగం పూర్తిగా దెబ్బతింటుందని, నిత్యావసర ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉందనిఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

### సేవా దృక్పథంతో ముందుకు సాగితే
## మంచి మార్పులు సాధ్యమవుతాయి



**వేంపల్లె సూర్య వాస్తవం:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మాసాంతర సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి సంస్థ చైర్మన్ బీ. చక్రపాణి రెడ్డి అధ్యక్షత వహించగా, కన్వీనర్ రంగారెడ్డి , రీజనల్ చైర్మన్ ఎం.రామ్మోహన్ రెడ్డి , డా. రంగయ్య,పి. సుభాష్ అదేవిధంగా సంస్థకు చెందిన పలువురు మానవత సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సమావేశంలో సంస్థ గతంలో చేపట్టిన సేవా కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. సామాజిక కార్యక్రమాలను మరింత విస్తరించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా బీ. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ,సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి. సేవా దృక్పథంతో ముందుకు సాగితేవ మంచి మార్పులు సాధ్యమవుతాయి అని తెలిపారు. సంస్థ చేపట్టే కార్యక్రమాలకు సభ్యులందరూ సహకరించి మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.సమావేశం చివరలో సభ్యులందరూ సమాజ సేవలో మరింత చురుకుగా పాల్గొనాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

### ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఉల్లిమెళ్ల లేక్ ఫ్రంట్ వద్ద

## సందడిగా వారాంతపు వేడుకలు

#### ఆకట్టుకున్న సంసిద్ సతీష్ రెడ్డి స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు





**పులివెందుల సూర్య వాస్తవం:** డాక్టర్ వైఎస్ఆర్ ఉల్లిమెళ్ల లేక్ ఫ్రంట్ ఆదివారం సాయంత్రం సాంస్కృతిక సౌరభాలతో కళకళలాడింది.వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.సంసిద్ సతీష్ రెడ్డి స్కూల్‌కు చెందిన విద్యార్థులు యువరాజ డాన్స్ మాస్టర్ పర్యవేక్షణలో అద్భుతమైన నృత్య ప్రదర్శనలు చేశారు. మహాగణపతి,నా అందం చూడు మామయ్య, వస్తున్నాయి ఫీలింగ్స్ వంటి ప్రాచుర్యం పొందిన పాటలకు చిన్నారులు వేసిన స్టెప్పులు అలరించాయి.చిన్నారుల ప్రతిభను చూసి ముగ్ధులైన ప్రేక్షకులు కరతాల ధ్వనులతో వారిని ఉత్సాహపరిచారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఈ ఆటపాటల్లో భాగస్వాములవ్వడంతో లేక్ ఫ్రంట్ ప్రాంగణమంతా సందడి నెలకొంది.ఈ కార్యక్రమ ఏర్పాట్లను శిల్పారామం పరిపాలనాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.పులివెందుల ప్రజలకు ఆహ్లాదాన్ని, చిన్నారులకు తమ ప్రతిభను చాటుకునే వేదికను కల్పించడమే ఈ వారాంతపు వేడుకల ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వరప్రసాద్ రెడ్డి మరియు శిల్పారామం సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు

### స్తంభాలగిరి ఈశ్వరుడిని దర్శించుకున్న టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు



**డక్కిలి, - సూర్య వాస్తవం:** మండలంలోని ప్రముఖ శివాలయం దేవుని వెల్లంపల్లి శ్రీ స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి వార్ల ఆలయమును తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు వెంపటి.మాధవనాయుడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డక్కిలి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రస్తుతం మాధవయ్యపాలెం సింగిల్ విండో చైర్మన్ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు వెంపటి మాధవ నాయుడుకి సాదరస్వాగతం పలికారు. వారికి దేవుని వెల్లంపల్లి ఆలయం అభివృద్ధి లో భాగంగా రోడ్లు మరియు శ్రీ స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి దేవుని ఆలయ అభివృద్ధి గురించి మరియు మండలంలోని పలు సమస్యల మీద వినతిపత్రం సమర్పించి మాట్లాడటంతో మాధవనాయుడు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## పోస్టర్లు ఆవిష్కరించిన సిఐ శ్రీరామ్



**పులివెందుల సూర్య వాస్తవం:** కంభం తిరుమలరెడ్డి ధర్మపత్ని రామ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ నుండి మే 5వ తేదీ వరకు ఉచిత కంటిపుర చికిత్స కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉచిత కంటి పోర చికిత్స పోస్టర్లను ఆదివారం అర్బన్ పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీరామ్, రిచ్ కిడ్ ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి, పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ హరి, చంద్రమోహన్ రెడ్డి, పఠాన్, మురళి, రాఘవేంద్ర రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, కులయప్ప లు పోస్టర్లను అర్బన్ పోలీస్ స్టేషన్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ నేత్రాలయ పుట్టపర్తి, కంభం తిరుమలరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ మహాత్రమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జయమ్మ కాలనీలోనీ వెంకటప్ప మెమోరియల్ స్కూల్ నందు ఈ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి మాత్రలు, అద్దాలు, ఉచితంగా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అక్కడికి వచ్చిన వారికి భోజన సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివరాల కోసం 8247705346,8247637864,9441131083నంబర్లకు సంప్రదించాలన్నారు.

### గతంలో గ్యాస్, నేడు డీజిల్, పెట్రోల్ కోసం

# వినియోగదారుల అవస్థలు

### డీజిల్ కొరత పరిస్థితుల ప్రభావమా లేక కృత్రిమమా?

### ఆందోళన పరిస్థితులను చక్కదిద్దాలంటున్న ప్రజలు



**పులివెందుల సూర్య వాస్తవం:** గడచిన రెండు మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా డీజల్ మరియు పెట్రోల్ కొరత కృత్రిమమా లేక పరిస్థితుల ప్రభావమా అన్న అనుమానంలో ప్రజలు ఆలోచిస్తుండగా గతంలో గ్యాస్ కోసం నేడు డీజిల్ మరియు పెట్రోల్ కోసం పెట్రోల్ బంకుల ముందు బారులు తీరడానికి గల కారణాలను ప్రభుత్వం పరిశీలించి పరిస్థితులను చక్కదిద్దాలని ప్రజలు కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా కొన్ని రోజుల క్రితం వరకు గ్యాస్ వినియోగం మాదిరే పెట్రోలు మరియు డీజిల్ కు కొరత ఏర్పడుతుందన్న అంచనాలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించేలా కేంద్రం వ్యవహరించి ఇతర దేశాల నుండి పెట్రోల్ మరియు డీజల్ ను దిగుమతి చేసుకొని కొరతకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నప్పటికీ గత రెండు మూడు రోజులుగా ఏపీలో విభిన్నమైన పరిస్థితులు నెలకొని అనూహ్యంగా కొన్ని జిల్లాల్లో కొరత ఏర్పడడానికి గల కారణాలను వాస్తవ పరిస్థితులను అధికారులు గ్రహించాలని, రాష్ట్రవ్యాప్తంగా 4,510 పెట్రోల్ బంకులు ఉండగా ఇంధన కొరతతో సుమారు 421 బంకులు మూతపడినట్లు అధికారుల దృష్టికి రాగా, కొన్నిచోట్ల నో స్టాక్ బోర్డులు ఒక్కసారిగా ప్రజలను ఆందోళన పడుతుండగా పెద్ద ఎత్తున ప్రజలు కూడా రోడ్లమీదకి వచ్చి బంకుల వద్ద బారులు తీరడం పట్ల అధికారులు విస్మయం వ్యక్తం చేస్తుండగా, డీజిల్ మరియు పెట్రోల్ సరఫరా గతంతో పోలిస్తే పది శాతం పెరిగినప్పటికీ కొరత వస్తుందన్న ఆందోళనతో వాహన దారులు భారీగా కొనుగోలు చేయడమే ప్రస్తుత రద్దీకి కారణమని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఏది ఏమైనప్పటికీ అధికార యంత్రాంగం చమురు సంస్థల ప్రతినిధులతో సమీక్షలు నిర్వహించి సంక్షోభ సమయం లో చమురు సంస్థలు మరింత సమర్ధవంతంగా పనిచేసే టట్లు చూడాలని, కృత్రిమ కొరత సృష్టించి వినియోగదా రులకు అసౌకర్యం కలిగించడం సరికాదని, సరఫరాలో తలెత్తిన ఇబ్బందులను అధిగమించే విధంగా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు వేడుకుంటున్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు ప్రశంసనీయం

#### - అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అంకం శివారెడ్డి, డాక్టర్ అపర్ణ





**రాయచోటి-సూర్య వాస్తవం:** నియోజకవర్గ కేంద్రం మైన రాయచోటి పట్టణము లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మానవులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎస్టియు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అంకం శివారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రతిభ జూనియర్ కాలేజ్ నందు మానవతా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే నెలవారి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయినా సందర్భంగా అయన మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాయచోటి ప్రధాన కేంద్రంగా నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలోని ప్రజలకు ఎన్నో రకాలైన సేవలను అందిస్తున్న విషయం ప్రజలందరికీ తెలిసిందే అని చెప్పారు.ప్రధానంగా శాంతి రథాలు, బాడీ ఫ్రీజర్స్, అంబులెన్సు అందించడంతోపాటు వివిధ పాఠశాలల్లో పేద, ప్రతిభ కలిగిన విద్యార్థులకు తగిన ఆర్థిక సహాయం అందిస్తూ, విద్యార్థులను సత్పావురులుగా తీర్చిదిద్దడానికి విలువలతో కూడిన అవగాహన కార్యక్రమాలు,,వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలు నాటే కార్యక్రమం, వేసవి కాలం లో అవసరమయిన చోట త్రాగు నీరు,బ్లడ్ డొనేషన లాంటి అనేక కార్యక్రమాలను చేపడుతూ ప్రజల కష్టాలను కొంచమైనా తగ్గించడానికి పాటుపడుతుండడం గొప్ప విషయం అన్నారు. సమస్త చైర్మన్ శివగంగ రెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, రామానాయుడుల కృషి ప్రశంసనీయమని ఈ ప్రాంతంలో దాదాపు 1000 సభ్యత్వలతో మానవతా సంస్థ పేద వారి ప్రతి కష్టంలోనూ తోడుందని ఆయన అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరో ముఖ్య అతిథి డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ మానవత సమస్త చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. సమావేశానంతరం అతిథులైన శివారెడ్డి,డాక్టర్ అపర్ణ గార్లను మానవతా సభ్యులు సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నరసింహా రెడ్డి, బాబురెడ్డి నాగ శేషారెడ్డి, గంగాధర్ నాయుడు వెంకటరమణ, ఖాదర్ బాషా, హరినాద్ రెడ్డి, మానవతా సభ్యులు పాల్గొన్నారు.

### ఇంధన సరఫరాపై ఎలాంటి కొరత లేదు

# ప్రజలు ఆందోళన చెందవద్దు

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** మదనపల్లి కలెక్టరేట్‌లోని కోర్టు హాలులో ఆదివారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పాత్రికేయుల సమావేశం నిర్వహించి జిల్లాలో డీజిల్, పెట్రోల్ సరఫరా పరిస్థితిపై స్పష్టతనిచ్చారు.జిల్లాలో డీజిల్, పెట్రోల్ మరియు హై స్పీడ్ పెట్రోల్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేదని, కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా చిన్న అంతరాయాలు వచ్చినప్పటికీ అవి పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరానికి మించిన ఇంధనం కొనుగోలు చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్), హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ప్రతినిధులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి, రాష్ట్రవ్యాప్తంగా ఇంధన సరఫరా పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. ఎక్కడా కొరత తలెత్తకుండా సమన్వయం పెంచుతూ సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు ఆయిల్ కంపెనీలు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో పరిస్థితిని కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నామని, జిల్లా సరఫరా అధికారి (డీఎస్ఓ) ఆధ్వర్యంలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయి అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పెట్రోల్ బంకులను తనిఖీ చేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.ప్రత్యేకంగా బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి ఘటనలు గమనించినట్లయితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ అవసరాలు, విద్యుత్ వినియోగం పెరగడం వల్ల ఇంధన డిమాండ్ పెరిగినప్పటికీ జిల్లాలో పెద్దగా ఇబ్బందులు లేవని తెలిపారు. ముందస్తు జాగ్రత్త చర్యలుగా అన్ని పెట్రోల్ బంకులకు సరిపడా నిల్వలు ఉండేలా ఆయిల్ కంపెనీలతో సమన్వయం కొనసాగుతున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కూడా ఇంధన సరఫరాపై సమీక్ష జరిగి, అన్ని జిల్లాల్లో నిరంతర మానిటరింగ్ చేయాలని ఆదేశాలు జారీ అయినట్లు తెలిపారు. జిల్లాలో ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి 24 గంటల పాటు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ - ఇంధనం సమృద్ధిగా అందుబాటులో ఉన్నందున ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, అవసరానికి మించి కొనుగోలు చేయకుండా సహకరించాలని కోరారు.ఇంధన సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1967 ను సంప్రదించాలని తెలిపారు. అలాగే మదనపల్లి కంట్రోల్ రూమ్ నంబర్ 08571-293001 ద్వారా కూడా డీజిల్, పెట్రోల్ సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.జిల్లాలో ఎలాంటి అంతరాయం లేకుండా డీజిల్, పెట్రోల్ సరఫరా కొనసాగుతుందని జాయింట్ కలెక్టర్ మరోసారి స్పష్టం చేశారు.



**బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు -**
**నిరంతర పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం:**
**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ**
**ఇంధన సరఫరాకు సంబంధించి...**
**ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ 1967**

# ప్రజల ఉద్యమంగా
# అన్నా క్యాంటీన్‌కు తోడ్పాటు...!


**- అనంతపురం జి. అనిల్ కుమార్**
**- ప్రజల భాగస్వామ్యంతో నిధుల సమీకరణకు శ్రీకారం.**



**అనంతపురం - సూర్య వాస్తవం :** సామాజిక బాధ్యతకు ప్రజల నుంచే ముందడుగు ఎలా ఉండాలో చూపించే ప్రేరణాత్మక ఉదాహరణగా, డిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకుడు జి. అనిల్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక అన్నా క్యాంటీన్ కార్యక్రమానికి మద్దతుగా ప్రత్యేక ప్రజా ఆధారిత నిధుల సమీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదలకు తక్కువ ధరకే ఆహారం అందించి "ఆకలిలేని ఆంధ్రప్రదేశ్" నిర్మాణమే ఈ కార్యక్రమ లక్ష్యం.ఈ కార్యక్రమం ప్రత్యేకత ఏమిటంటే---ఒక సాధారణ పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకానికి మద్దతుగా ముందుకు వచ్చి, ప్రజల భాగస్వామ్యాన్ని ఒక శక్తివంతమైన సామాజిక మార్పుగా మలచడం.ఈ లక్ష్యంతో రూపొందించిన "సపోర్ట్ అన్నా క్యాంటీన్" పోస్టర్లను అనంతపురం జిల్లా కలెక్టర్ అధికారికంగా ఆవిష్కరించారు. ఈ పోస్టర్లు గ్రామాలు, పట్టణాలు, అలాగే డిజిటల్ వేదికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయబడతాయి. అనిల్ కుమార్ సోషల్ మీడియా వేదికల ద్వారా ఇప్పటికే అన్నా క్యాంటీన్లపై అవగాహన పెంచుతూ లక్షలాది మంది ప్రజలను చేరుకున్నారు.ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, అనిల్ కుమార్ చిన్న చిన్న సహకారాల ద్వారానే పెద్ద మార్పు సాధ్యమని తెలిపారు. జన్మదినాలు, వివాహ వార్షికోత్సవాలు, వర్ధంతులు వంటి వ్యక్తిగత సందర్భాలను అన్నా క్యాంటీన్లలో భోజనాలు అందించేందుకు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఇది కేవలం విరాళాల సేకరణ కాదు, ఇది ప్రజల ఉద్యమం. ఒక వ్యక్తి ఇచ్చే ?100 కూడా ఒక ఆకలితో ఉన్న వ్యక్తికి ఆహారం అందించగలదు. ప్రతి ఒక్కరూ ముందుకు వస్తే, గ్రామ స్థాయిలోనే ఆకలి సమస్యను నిర్మూలించవచ్చు," అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణ యువతలో సేవాభావాన్ని పెంపొందించడం. అనిల్ కుమార్ ప్రైవేట్ పాఠశాలలను సంప్రదించి విద్యార్థులను స్వచ్ఛందంగా పాల్గొనాలని ప్రోత్సహిస్తున్నారు. గత వారం రోజుల్లోనే రెండు పాఠశాలలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యి, కలిపి సుమారు ?1 లక్ష వరకు విరాళాలు అందించడం విశేషం.ఇక కార్పొరేట్ సంస్థలకు కూడా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. స్పష్టమైన లక్ష్యంతో, ఒక సంవత్సరంలో ?1.5 కోట్లు సమీకరించాలని అనిల్ కుమార్ వ్యక్తిగతంగా సంకల్పించారు.ఈ కార్యక్రమం ప్రభుత్వం మరియు ప్రజల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమాజం సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడానికి మార్గం చూపుతోంది. ఒక వ్యక్తి ఆలోచన ఎలా సమూహ శక్తిగా మారి పెద్ద సామాజిక మార్పుకు దారితీస్తుందో ఈ ఉద్యమం స్పష్టంగా తెలియజేస్తోంది.




# పెట్రోల్ బంక్ ను తనిఖీ
# క్యాన్లు బాటిల్స్ లో అమ్మకం వద్దు
## - డక్కిలి తహసీల్దార్ శ్రీనివాసులు






**డక్కిలి, సూర్య వాస్తవం:** మండలంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందంటూ వ్యాపిస్తున్న పుకార్లను ప్రజలు నమ్మవద్దని తహసీల్దార్ ఎం. శ్రీనివాసులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు ఆదివారం లింగసముద్రం గ్రామంలోని ఐఓసీఎల్ పెట్రోల్ బంక్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా బంక్‌లోని ఇంధన నిల్వలను పరిశీలించిన తహసీల్దార్, పెట్రోల్ మరియు డీజిల్ 20,000 లీటర్ల సామర్థ్యం ట్యాంకులు ఉన్నాయని అయితే తనిఖీ సమయానికి పెట్రోల్ 9,156 లీటర్లు, డీజిల్ 2,760 లీటర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. రెండు రోజులుగా ఉద్దేశపూర్వకంగా కొరత ఉందన్న తప్పుడు ప్రచారం చేయడం వల్ల వాహనదారులు అవసరం లేకున్నా క్యాన్లు, బాటిళ్లతో వచ్చి ఇంధనం నిల్వ చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, వాహనం లేకుండా క్యాన్లు, వాటర్ బాటిళ్లలో ఇంధనం ఇవ్వకూడదని బంక్ యజమానులకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.ఇప్పటి నుంచి పెట్రోల్ బంకుల వద్ద పోలీస్, రెవెన్యూ సిబ్బంది నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనాలతో వచ్చిన వారికి మాత్రమే ఇంధనం అందజేస్తామని స్పష్టం చేశారు.మండలంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేదని, అనవసరమైన వదంతులను నమ్మకుండా ప్రజలు సహకరించాలని తహసీల్దార్ కోరారు.


# బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన

**- ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఘనంగా భూమిపూజ**
**-ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**
**-ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కృషికి అభినందనలు**
**- 30 ఏళ్ల పోరాటానికి ఫలితం దక్కిందని ఎమ్మార్పీఎస్ నేతల వ్యాఖ్య**



**ఓనాయుడుపేట, సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గోవిందు వాసు మాదిగ మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 5న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ భూమిపూజ నిర్వహించి విగ్రహ ప్రతిష్టకు మార్గం సుగమం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనేక సంవత్సరాలుగా విగ్రహ ప్రతిష్ట కోసం ఎమ్మార్పీఎస్ మరియు మాదిగ ఉద్యోగుల సమాఖ్య తరపున జరిగిన దీర్ఘకాలిక పోరాటానికి ఆమె కృషి ఫలితంగా ఇప్పుడు ఫలితం దక్కిందని పేర్కొన్నారు.దాదాపు మూడు దశాబ్దాలుగా సాగుతున్న ఈ డిమాండ్ నెరవేరడం పట్ల మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విగ్రహ ప్రతిష్టతో సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానేత బాబు జగజీవన్ రామ్ సేవలు మరింతగా ప్రజలకు చేరువవుతాయని అభిప్రాయపడ్డారు.అలాగే తెలుగుదేశం పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షుడు 786 రఫీ ఈ కార్యక్రమానికి అండగా నిలుస్తూ సహకారం అందిస్తున్నందుకు ఆయనకు కూడా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండాపురం శ్రీనివాసులు, జడ చలపతి , మాసవరం రాధాకృష్ణ , వీర రాఘవులు , శ్రీనివాసులు , దొరబాబు , సుధాకర , ఎమ్మార్పీఎస్ సూళ్లూరుపేట ఇంచార్జ్ కుక్కమల్లి రవి , గోవిందు శ్రీనివాసులు , గూటూరు హజరత్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.నాయుడుపేటలో బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు ప్రారంభమైన ఈ కార్యక్రమం సామాజిక న్యాయం, సమానత్వం పట్ల ఉన్న కట్టుబాటుకు ప్రతీకగా నిలుస్తుందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.

## నూతన వధు వరులను ఆశీర్వదించిన
## వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి




**పామిడి-సూర్య వాస్తవం:** పామిడి పట్టణం లో కోగటం భాస్కర్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు బంగారు షాప్ ఆదాం సాబ్ కుమార్తె వివాహానికి వారి పిలుపుమేరకు ముఖ్య అతిధిగా హాజరై వధువు వరుడులను ఆశీర్వదించిన వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి , చెన్నకేశవ రెడ్డి కుమారుడు తేజ రెడ్డి పామిడి పట్టణ కన్వీనర్, నాగూర్ ఈశ్వర్ రెడ్డి , జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి , కత్తిరిమల సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఫిర్యాదు బాబా సాహెబ్ , జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి మీసాల రామచంద్ర , నీలకంఠ రెడ్డి , ధనుంజయ రెడ్డి ,రామిరెడ్డి , అలీ, షాషావలి రాజు, ఉదయ్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## దివ్యాంగుల శిక్షణాకేంద్రానికి శశిభూషణ్ ఆర్థిక సాయం



**పులివెందుల సూర్య వాస్తవం:** దివంగత జర్నలిస్ట్ పసుపులేటి రత్నం 4వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యాపారవేత్త ముచ్చుకోట శశి భూషణ్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. రత్నం ఆత్మశాంతి కొరకు అందరూ రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.లి అనంతరం రత్నం జ్ఞాపకార్థం దివ్యాంగుల చేతివృత్తుల శిక్షణ కేంద్రానికి శశిభూషణ్ ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. తదనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశ రు,ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ నాయకులు రఘునాథరెడ్డి, సాయికుమార్, శివాజీ రాజారెడ్డి, టైలరింగ్ అభ్యర్థులు, ఆర్గనైజర్ గూగూడు వలి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పాత్రికేయులందరికీ టిడ్కో గృహాలు
### - మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల -సూర్య వాస్తవం:** నంద్యాల పట్టణంలోని అర్హత కలిగిన పాత్రికేయులందరికీ సొంత ఇంటి కల నెరవేరుస్తామని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు మరియు నంద్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు . పట్టణంలోని అయ్యలూరు మరియు ఎస్.ఆర్.బి.సి ప్రాంతాల్లో నిర్మించిన టిడ్కో గృహాలను పాత్రికేయులకు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు .శుక్రవారం నంద్యాల మున్సిపాలిటీ నందు జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ విలేకరులతో మాట్లాడుతూ సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే పాత్రికేయుల సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలోనే పాత్రికేయుల గృహ వసతిపై ఇచ్చిన హామీ మేరకు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న టిడ్కో ఇళ్లను వారికి కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయ్యలూరు మరియు ఎస్.ఆర్.బి.సి కాలనీల్లో ఉన్న గృహాలు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల మేరకు అర్హులైన ప్రతి పాత్రికేయునికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు . ఈ సువర్ణ అవకాశాన్ని పాత్రికేయులందరూ సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఫరూక్ కోరారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని, నంద్యాల అభివృద్ధిలో మీడియా పాత్ర కీలకమని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ కొనియాడారు.

## మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన కార్యక్రమం

**స్త్రీరక్ష పోర్టల్, శక్తి టీమ్ అత్యవసర సేవల వినియోగంపై అవగాహన**
**క్రైం అగనెస్ట్ ఉమెన్ నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలపై సూచనలు .**



**కూడేరు : సూర్య వాస్తవం** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు... అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, కూడేరు సి.ఐ జి.రాజు ఆధ్వర్యంలో కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామంలో మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు పాల్గొని పోలీస్ శాఖ అందించిన మార్గనిర్దేశాన్ని ఆసక్తిగా స్వీకరించారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ముఖ్యంగా గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాల వంటి అంశాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే, శక్తి టీమ్ సేవలు, మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీస్ స్టేషన్‌లో అందించే సేవల గురించి కూడా తెలియజేశారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని అధికారులు హితవు పలికారు. కుటుంబ మరియు సామాజిక స్థాయిలో మహిళల భద్రతకు అందరూ బాధ్యత వహించాలని సూచించారు. అదేవిధంగా, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## సైలెంట్ గా పెళ్లి చేసుకున్న మెహ్రీన్ పిర్జాదా పెళ్లి...

### వైరల్ అవుతున్న ఫోటోలు!





టాలీవుడ్ 'కృష్ణగాడి వీరప్రేమ గాథ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై, తనదైన అందం మరియు నటనతో మెప్పించిన హీరోయిన్ మెహ్రీన్ పిర్జాదా ఓ ఇంటి కోడలు అయ్యారు. గత కొంతకాలంగా తన పర్సనల్ లైఫ్‌ను చాలా సీక్రెట్‌గా ఉంచిన ఈ బ్యూటీ, ఈరోజు అతి కొద్దిమంది సన్నిహితులు మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో అత్యంత వైభవంగా వివాహం చేసుకున్నారు. తన పెళ్లికి సంబంధించిన ఫోటోలను మెహ్రీన్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేయడంతో నెట్టింట శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఆ విశేషాలు మీకోసం కొండల మధ్య గ్రాండ్ వెడ్డింగ్: మెహ్రీన్ వివాహం ప్రకృతి ఒడిలో, ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో జరిగినట్లు తెలుస్తోంది. షేర్ చేసిన ఫోటోలను చూస్తే, కొండల నేపథ్యంలో ఒక అందమైన వేదికపై ఈ వివాహ వేడుక జరిగినట్లు అర్థమవుతోంది. మెహ్రీన్ తన పెళ్లి కోసం పింక్ కలర్ లెహంగాను ఎంచుకోగా, వరుడు కూడా దానికి మ్యాచింగ్ అయ్యేలా పింక్ షేడ్ షేర్వాణీ మరియు తలపాగా ధరించి మెరిసిపోయారు. ఈ 'మేడ్ ఇన్ హెవెన్' జంటను చూసి అభిమానులు మురిసిపోతున్నారు. మెహ్రీన్ వివాహం అర్ష్ ఔలక్ అనే ఓ బిజినెస్ మెన్ తో జరిగినట్లు సమాచారం. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో అతడిని ట్యాగ్ చేస్తూ "మాచ్ మేడ్ ఇన్ హెవెన్" అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. కొద్దికాలం క్రితం నిశ్చితార్థం రద్దు చేసుకున్న తర్వాత మెహ్రీన్ తన కెరీర్ మీద దృష్టి పెట్టారు. మళ్ళీ ఇప్పుడు తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని మొదలుపెట్టడంతో ఆమె సన్నిహితులు, తోటి నటీనటులు జంటకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలుపుతున్నారు. ఎంతో రాయల్‌గా!: మెహ్రీన్ తన పెళ్లిని ఆర్భాటంగా కాకుండా, చాలా సింపుల్‌గా మరియు హుందాగా ప్లాన్ చేసుకున్నారు. కేవలం అతి ముఖ్యమైన అతిథులను మాత్రమే ఈ వేడుకకు ఆహ్వానించినట్లు తెలుస్తోంది. పెళ్లి వేదిక అలంకరణ కూడా పూలతో ఎంతో చూడచక్కగా ఉంది. మెహ్రీన్ లుక్ విషయానికి వస్తే.. మినిమమ్ మేకప్‌తో, ట్రెడిషనల్ జ్యువెలరీ ధరించి ఒక పంజాబీ వధువులా ఎంతో కలకలలాడిపోయారు. ఈ ఫోటోలు ఇప్పుడు టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. పెళ్లి తర్వాత మెహ్రీన్ సినిమాల్లో కొనసాగుతారా లేదా అనేది ఇప్పుడు అభిమానుల్లో ఆసక్తిని రేపుతోంది. సాధారణంగా హీరోయిన్లు పెళ్లి తర్వాత కెరీర్‌కు గ్యాప్ ఇస్తుంటారు. అయితే, మెహ్రీన్ తన భవిష్యత్తు ప్రణాళికల గురించి ఇంకా ఏమీ వెల్లడించలేదు. ప్రస్తుతం ఆమె పెళ్లి ఫోటోలు ఇంటర్నెట్‌లో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. 'ఎఫ్ 2', 'ఎఫ్ 3' సినిమాలతో మెప్పించిన ఈ 'హనీ' తన వైవాహిక జీవితంలోనూ సంతోషంగా ఉండాలని నెటిజన్లు కోరుకుంటున్నారు

## తుపానుకు ముందు ప్రశాంతత..

## రామ్ చరణ్‌తో బుచ్చిబాబు స్పెషల్ ఫోటో!



- రామ్ చరణ్‌తో దిగిన ఫోటోలను షేర్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు
- తుపానుకు ముందు ప్రశాంతత అంటూ ఆసక్తికర వ్యాఖ్య
- నాకు ఇష్టమైన పోజు అంటూ చరణ్‌పై అభిమానం చాటుకున్న దర్శకుడు
- జూన్‌లో 'పెద్ది' గ్రాండ్ రిలీజ్
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేటెస్ట్ పిక్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'ఉప్పెన' ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రాబోతున్న 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించి దర్శకుడు బుచ్చిబాబు సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. రామ్ చరణ్‌తో కలిసి ఉన్న కొన్ని ఫోటోలను ఆయన పంచుకున్నారు.

ఈ ఫోటోలలో రామ్ చరణ్, బుచ్చిబాబు ఎంతో ఉత్సాహంగా, నవ్వుతూ కనిపించారు. ఈ ఫోటోలకు "తుపానుకు ముందు ప్రశాంతత" అని క్యాప్షన్ జోడించడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అంతేకాకుండా, "నాకు ఇష్టమైన పోజులో నా ఫేవరెట్ సర్.. లవ్ యూ సర్" అంటూ రామ్ చరణ్‌పై బుచ్చిబాబు తన అభిమానాన్ని చాటుకున్నారు.

ప్రస్తుతం 'పెద్ది' షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ సినిమాను జూన్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'ఆర్ఆర్ఆర్'తో ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన రామ్ చరణ్, తొలి సినిమా 'ఉప్పెన'తోనే బ్లాక్‌బస్టర్ అందుకున్న బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలోనూ, అభిమానుల్లోనూ అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి.

ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండగా.. సినిమా అప్‌డేట్స్ కోసం మెగా అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు.



# కోల్‌కతా సూపర్!

- లక్నోపై సూపర్ ఓవర్లో గెలుపు
- నైట్‌రైడర్స్ 155/7, సూపర్‌జెయింట్స్ 166/8

ఐపీఎల్‌లో ఈ శనివారం భారీ స్కోర్ల ధమాకా అభిమానులను అలరించగా.. ఆదివారం స్వల్ప స్కోర్ల థ్రిల్లర్ ఉత్రూతలూగించింది. లక్నో ఎకానా స్టేడియంలో సూపర్‌జెయింట్స్, నైట్‌రైడర్స్ తొలుత పూర్తి మ్యాచ్‌లో సమవుజ్జీలుగా నిలిచాయి. సునీల్ నరైన్, రింకు సింగ్ మేనియాతో సూపర్ ఓవర్లో నైట్‌రైడర్స్ ఘన విజయం సాధించింది. లక్నో సూపర్‌జెయింట్స్‌కు సీజన్లో ఇది ఆరో ఓటమి. సూపర్ ఓవర్‌కు దారితీసిన థ్రిల్లర్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌పై కోల్‌కతా నైట్‌రైడర్స్ ఘన విజయం సాధించింది. సూపర్ ఓవర్లో తొలుత సునీల్ నరైన్ మాయకు నికోలస్ పూరన్ (0), ఎడెన్ మార్‌క్రామ్ (0) డకౌట్ కావటంతో మూడు బంతుల్లోనే లక్నో పోరాటం ముగిసింది. ఛేదనలో ప్రిన్స్ యాదవ్ వేసిన తొలి బంతినే రింకు సింగ్ (4) బౌండరీకి తరలించి నాటకీయతకు తెరదించాడు. దీంతో కోల్‌కతా నైట్‌రైడర్స్ సీజన్లో రెండో విజయం ఖాతాలో వేసుకుంది. అంతకుముందు, రింకు సింగ్ (83 నాటౌట్, 51 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సులు) అజేయ అర్థ సెంచరీతో కోల్‌కతా నైట్‌రైడర్స్ తొలుత 20 ఓవర్లలో 7 వికెట్లకు 155 పరుగులు చేసింది. ఛేదనలో కెప్టెన్ రిషబ్ పంత్ (42, 38 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), ఎడెన్ మార్‌క్రామ్ (31, 27 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), ఆయుశ్ బదొని (24, 19 బంతుల్లో 2 సిక్సులు) రాణించటంతో లక్నో సూపర్‌జెయింట్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 155 పరుగులు చేసింది. 20 ఓవర్ల ఆటలో ఇరు జట్ల స్కోర్లు సమం అయ్యాయి.

### సమిష్టిగా మెరిసినా..

లక్నో సూపర్‌జెయింట్స్ లక్ష్యం 156 పరుగులు. సొంతగడ్డ ఎకానె పిచ్ స్వభావంపై ఆ జట్టుకు మెరుగైన అవగాహన



అదనపు బలం. కానీ ఛేదనలో సూపర్‌జెయింట్స్ ఆరంభం నుంచి తడబాటుకు గురైంది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (2), నికోలస్ పూరన్ (9), ముకుల్ చౌదరి (1) దారుణంగా నిరాశపరిచారు. ఎడెన్ మార్‌క్రామ్ (31), రిషబ్ పంత్ (42) పరుగుల వేటలో ఆకట్టుకున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై దాదాపు ఇదే పరిస్థితుల్లో అజేయ అర్థ సెంచరీతో జట్టును గట్టెక్కించిన రిషబ్ పంత్.. ఈసారి లక్నోలో నిరాశపరిచాడు. సునీల్ నరైన్ ఓవర్లో పంత్ వికెట్ పడటంతో.. సూపర్‌జెయింట్స్ తీవ్ర ఒత్తిడిలో పడింది. ఆయుశ్ బదొని ఆఖర్లో సూపర్‌జెయింట్స్ ఆశలు ఆవిరి కాకుండా చూశాడు. ఆఖరు ఓవర్లో లక్నోకు 17 పరుగులు అవసరం కాగా.. కార్తీక్ త్యాగి రెండు నో బాల్స్‌తో సూపర్‌జెయింట్స్ శిబిరంలో ఉత్సాహం నింపాడు. ఆఖరు బంతికి ఏడు పరుగులు అవసరమైన దశలో మహ్మద్ షమి సిక్సర్ బాది మ్యాచ్‌ను టై చేశాడు. ఇంపాక్ట్ ప్లేయర్ హిమ్మత్ సింగ్ (19) ఆఖరు ఓవర్లో అవుటైనా.. సూపర్‌జెయింట్స్‌ను రేసులోనే నిలిపాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, వైభవ్ అరోరాలు రెండేసి వికెట్లు పడగొట్టారు. సునీల్ నరైన్, కామెరూన్ గ్రీన్ స్వల్ప స్కోర్ల మ్యాచ్‌లో పరుగులు కట్టడి చేసి బ్యాటర్లపై ఒత్తిడి పెంచారు.

### రింకు సింగ్ ఒక్కడే

తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ఏదీ కలిసి రాలేదు. లక్నో సూపర్‌జెయింట్స్ బౌలర్ మోషిన్ ఖాన్ (5/23) ఐదు వికెట్ల ప్రదర్శనతో నిప్పులు చెరిగాడు. దీంతో కోల్‌కతా నైట్‌రైడర్స్ బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. ఓపెనర్లు టిమ్ సీఫర్ట్ (0), అజింక్య రహానె (10), రఘువంశీ (9), రోవ్‌మాన్ పావెల్ (1), అనుకూల్ రారు (0), రమణ్‌దీప్ సింగ్ (6), సునీల్ నరైన్ (4 నాటౌట్) తేలిపోయారు. 11 ఓవర్లలో 73 పరుగులకు 6 వికెట్లు కోల్పోయిన కోల్‌కతా నైట్‌రైడర్స్ వంద పరుగులు చేసినా గొప్పే అనిపించింది. ఈ దశలో రింకు సింగ్ (83 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 42 బంతుల్లో అర్థ సెంచరీ సాధించాడు. కామెరూన్ గ్రీన్, రమణ్‌దీప్ సింగ్, సునీల్ నరైన్‌లు తడబడినా... ఈ ముగ్గురితో రింకు సింగ్ వరుసగా 42, 20, 62 పరుగుల భాగస్వామ్యాలు నిర్మించాడు. దీంతో కోల్‌కతా నైట్‌రైడర్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 155 పరుగులు చేసింది. సహచర బ్యాటర్లు పరుగులు చేసేందుకు ఆపసోపాలు పడిన పిచ్‌పై రింకు సింగ్ బాధ్యతాయుత బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఐదు సిక్సులు, ఏడు ఫోర్లతో అజేయంగా 83 పరుగులు చేశాడు. ఇన్నింగ్స్ ఆఖరు రెండు ఓవర్లలో 43 పరుగులు పిండుకున్న రింకు సింగ్.. ఇరు జట్ల మధ్య వ్యత్యాసంగా నిలిచాడు. ఆఖరు ఓవర్లో 26 పరుగులు ఇచ్చిన సూపర్‌జెయింట్స్.. అందుకు భారీ మూల్యమే చెల్లించుకుంది.

## ఐపీఎల్‌లో సంజూ

## శాంసన్ సరికొత్త రికార్డ్



ఈ ఘనత సాధించిన 10వ బ్యాటర్‌గా నిలిచిన సంజూప్రస్తుత సీజన్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు నమోదు చేశాడుచెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించాడు. ఐపీఎల్‌లో బంతుల పరంగా అత్యంత వేగంగా 5000 పరుగులు పూర్తి చేసిన భారత బ్యాటర్‌గా అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆదివారం చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజూ ఈ మైలురాయిని అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో రెండో ఓవర్‌లో కగిసో రబాడ బౌలింగ్‌లో ఫోర్ కొట్టడం ద్వారా సంజూ 5000 పరుగుల మార్కును దాటాడు. అయితే, కాసేపటికే నాలుగో ఓవర్‌లో అదే రబడ బౌలింగ్‌లో 11 పరుగుల వద్ద ఔటయ్యాడు. కాగా, ఈ ఘనతను కేవలం 3555 బంతుల్లోనే సాధించి, అత్యంత వేగవంతమైన భారత బ్యాటర్‌గా సంజూ రికార్డు నెలకొల్పాడు. ఓవరాల్‌గా ఐపీఎల్‌లో 5000 పరుగులు పూర్తి చేసిన 10వ బ్యాటర్ అతడే. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీ, సురేశ్ రైనా వంటి దిగ్గజాలు ఉన్నారు. 2013లో ఐపీఎల్ అరంగేట్రం చేసిన 31 ఏళ్ల సంజూ, ఇప్పటివరకు రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. రాజస్థాన్ జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. ఆ ఫ్రాంచైజీ తరఫున 4,000 పరుగులు చేసిన తొలి ఆటగాడిగానూ గత సీజన్‌లో నిలిచాడు. సంజూ గత కొంతకాలంగా అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. 2024 సీజన్‌లో 531 పరుగులు సాధించి కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. ప్రస్తుత 2026 సీజన్‌లో కూడా 8 మ్యాచ్‌ల్లో 50.67 సగటుతో 304 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉండటం విశేషం. తన ఐపీఎల్ కెరీర్‌లో మొత్తం 5 సెంచరీలు, 31 అర్ధసెంచరీలు నమోదు చేశాడు.

# అనంతలో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం



**రుద్రంపేటలో దారుణానికి ఒడిగట్టిన వైసీపీ నేత..**
**ఆరేళ్ల చిన్నారిపై వైసీపీ నేత ఖాజా హుస్సేన్ అత్యాచారయత్నం..**
**హుస్సేన్‌ను పట్టుకుని గుండు కొట్టించి,**
**దేహశుద్ధి చేసిన స్థానికులు..**
**అనంతరం నిందితుడిని ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ లో**
**అప్పగించిన బాలిక కుటుంబ సభ్యులు.**
**పత్తా లేని ప్రొటెక్షన్ ఆఫీసర్లు...!**
**రంగంలోకి దిగిన ఐసీడీఎస్ అధికారులు**

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** కామాంధుల లైంగిక వేధింపులకు చిన్నారి బలైంది. అభంశుభం తెలియని ఆరేళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి యత్నించాడు ఓ దుర్మార్గుడు. అనంతపురంలో దారుణం జరిగింది. ఆరేళ్ళ చిన్నారిపై ఓ మానవమృగం అత్యాచారానికి పాల్పడ్డారు. తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ వివరాలను పరిశీలిస్తే అనంతపురం నగరంలోని రుద్రంపేటలో నివసించే ఆరేళ్ల బాలికపై వైసీపీ నేత ఖాజా హుస్సేన్ అత్యాచారయత్నానికి పాల్పడిన విషయం వెలుగుచూసింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. నిందితుణ్ని ఇంటి నుంచి బయటకు లాక్కొచ్చి, దేహశుద్ధి చేశారు. గుండు కొట్టించి, ముఖానికి రంగు పూసి వీధుల్లో ఊరేగించారు. ఆ తర్వాత నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.
పత్తా లేని ప్రొటెక్షన్ ఆఫీసర్లు

**ఐసీపీఎస్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు తీరుపై ఆగ్రహం, అసంతృప్తి**

అనంతపురం రుద్రంపేటలో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచార ఘటన ఆదివారం వెలుగులోకి రాగా..ఆ ప్రాంత ప్రజల్లో ఆగ్రహం పెల్లుబుకుతోంది.అయితే తక్షణం స్పందించాల్సిన ఐసీడీఎస్ అనుబంధం ఐసీపీఎస్ లీగల్, ప్రొటెక్షన్ ఆఫీసర్లు ఇంతవరకు స్పందించకపోవడంపై సర్వత్రా ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తమవుతోంది.చిన్నారిపై





అత్యాచారానికి ఒడిగట్టిన వైసీపీ నాయకుడిని అక్కడి ప్రజలు పట్టుకొని దేహశుద్ధి చేశారు. అంతటితో ఆగక నాల్గో పట్టణ పోలీసులకు పట్టించారు.ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో, వాట్సప్ గ్రూపుల్లో విస్తృతంగా ప్రచారం కావడంతో స్పందించిన ఐసీడీఎస్ పీడీ శశికళ, మిషన్ వాత్సల్య జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి తక్షణం స్పందించారు. వారి ఆదేశాల మేరకు డీసీపీఓ మంజునాథ్, చైల్డ్ లైన్ సూపర్ వైజర్ నవీన్, కేస్ వర్కర్ ఇర్ఫాన్ హుటాహుటిన ఘటన స్థలికి చేరుకున్నారు. తాము చేయాల్సిన పనులు చేస్తున్నారు.అయితే దగ్గర ఉండి లీగల్ గా అన్నీ సేవలు అందించాల్సిన ఐసీపీఎస్ లీగల్, ప్రొటెక్షన్ ఆఫీసర్లు తమకేం సంబంధం లేనట్లు ఇళ్లకే పరిమితం కావడం చర్చనీయాంశమైంది.చిన్నారిపై ఇంత దారుణం జరిగితే మానవత్వంతో స్పందించాల్సిన లీగల్, ప్రొటెక్షన్ ఆఫీసర్ల నుంచి కనీస స్పందన లేకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు.ప్రతి రోజూ ఆ కేసు, ఈ కేసు ఉందంటూ హంగామా చేసే లీగల్, ప్రొటెక్షన్ ఆఫీసర్లు దారుణ ఘటన జరిగితే ఎందుకు స్పందించలేదో అంతుబట్టడం లేదు.శిశుగృహలో గతంలో జరిగిన ఘటనలోనూ ప్రొటెక్షన్ ఆఫీసర్ల పాత్ర ఉన్నప్పటికీ తమకున్న పలుకుబడితో బయటపడగలిగారనే విమర్శలు ఇప్పటికీ ఉన్నాయి.

**రంగంలోకి దిగిన ఐసీడీఎస్ అధికారులు**

అనంతపురం రుద్రంపేటలో ఆరేళ్ల చిన్నారిపై వైసీపీ నేత అత్యాచారానికి పాల్పడిన ఘటన నేపథ్యంలో ఐసీడీఎస్ అధికారులు అప్రమత్తమయ్యారు. సామాజిక మాధ్యమాలు, వాట్సప్ గ్రూపుల్లో ఈ విషయం విస్తృతంగా ప్రచారం కావడంతో ఐసీడీఎస్ పీడీ శశికళ, మిషన్ కో ఆర్డినేటర్ శ్రీదేవి, డీసీపీఓ మంజునాథ్, సఖి మేనేజర్ శాంతామణి, చైల్డ్ లైన్ సూపర్ వైజర్ నవీన్, కేస్ వర్కర్ ఇర్ఫాన్ హుటాహుటిన నాల్గో పట్టణ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు.
సీఐ శ్రీకాంత్ తో మాట్లాడారు. ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు చిన్నారిని పరామర్శించి వచ్చారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యాచారానికి పాల్పడిన నిందితుడు వైసీపీ నాయకుడు కావడంతో కేసు నమోదుకు పోలీసులు వెనుక ముందు ఆలోచిస్తున్నట్లు పుకార్లు రావడంతో ఐసీడీఎస్ అధికారులు తీవ్రంగా స్పందించారు. సీఐ శ్రీకాంత్ తో చర్చించారు. తమ పరిశీలనకు వచ్చిన అంశాలను సీఐ శ్రీకాంత్ కు వివరించారు. కేసు నమోదు చేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

**ప్రొటెక్షన్ ఆఫీసర్లు ఏమయ్యారో..?**

ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం జరిగితే ఐసీడీఎస్ పీడీ శశికళ, మిషన్ శక్తి జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, డీసీపీఓ మంజునాథ్, సఖి మేనేజర్ శాంతామణి, చైల్డ్ లైన్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకున్నారు. పోలీస్ అధికారులను కలిసి కేసు నమోదు చేయించడంలో తీవ్రంగా శ్రమించారు. అయితే ఐసీపీఎస్ లీగల్, ప్రొటెక్షన్ ఆఫీసర్లు ఘటనా స్థలికి గానీ, పోలీస్ స్టేషన్ కు గానీ రాకపోవడం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. చిన్నారికి దగ్గరుండి అన్నీ రకాల సహాయ పడాల్సిన ప్రొటెక్షన్ ఆఫీసర్లు ఎందుకు గైర్హాజరు అయ్యారో తెలియడం లేదు. వీరిపై ఐసీడీఎస్ ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# నాయుడుపేటలో రోడ్డు ప్రమాదం

**కారు ఢీకొని బైక్ రైడర్ గాయాలు**

**బాలాజీ కాటా సమీపంలో ఘటన**





**కేసు నమోదు చేసిన పోలీసులు**

**నాయుడుపేట, సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని బాలాజీ కాటా సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అదుపుతప్పిన కారు ఎదురుగా వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి గాయపడ్డాడు.స్థానికుల సమాచారం మేరకు, వెంకటగిరికి చెందిన ఎం. మనోజ్ నడుపుతున్న కారు నియంత్రణ కోల్పోయి బైక్‌ను ఢీకొట్టినట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో బైక్ రైడర్‌కు గాయాలు కాగా, వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.

# టీటీడీకి రూ.1.20 కోట్లు విరాళం



**తిరుమల- సూర్య వాస్తవం:** హైదరాబాద్ కు చెందిన మాక్స్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన శ్రీ బి.వి.వి.ఎస్.ఎన్. రాజు ఆదివారం టీటీడీకి రూ. 1.20 కోట్లువిరాళంగా అందించారు. ఇందులో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఒక రోజు అన్న ప్రసాద వితరణకు రూ. 44 లక్షలు, శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. 76 లక్షలు విరాళం ఇచ్చారు.ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు.

**జన్మజన్మల పుణ్యఫలం శ్రీవీరబ్రహ్మేంద్రుని దర్శన భాగ్యం**

# వైభవంగా 333వ ఆరాధన గురుపూజ మహోత్సవాలు



**జై వీరబ్రహ్మ జై గోవిందమాంబ**
**జై నామ స్మరణతో మారుమోగిన మఠం**
**బ్రహ్మంగారి దర్శనానికి పోటెత్తిన భక్తులు**
**తెలుగు రాష్ట్రాల నుండి కాక తమిళనాడు కర్ణాటక నుండి భారీగా తరలివచ్చిన భక్తులు**
**సింహాసనం పై భక్తులకు దర్శనమిచ్చిన మఠాధిపతులు**
**శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారు**





**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 333వ ఆరాధన గురుపూజ మహోత్సవాల వేడుకలు వైభవోపేతంగా కళాకాంతులతో భక్తుల భక్తి భావనల మధ్య అంగరంగ వైభవంగా జరుగుచున్నది ప్రాతఃకాలం నుండి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి సుప్రభాత నామ కీర్తన అభిషేక సహస్రనామార్చన కార్యక్రమా లతో మొదలై స్వామివారు సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్ర సుధీనమైన వైశాఖ శుద్ధ దశమి ఆదివారము నాడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దర్శన భాగ్యం కోసం బారులు తీరారు జై వీర బ్రహ్మ జై గోవిందమాంబ జై అనే నామస్మరణతో బ్రహ్మంగారి మఠం మొత్తము మారు మోగింది బ్రహ్మంగారి దర్శనానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తులు స్వామి వారి దర్శనం కోసం వచ్చారు

**దీక్షాబంధనాలంకారంలో స్వామి వారు భక్తులకు దర్శనం**

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు సజీవ సమాధి ఇష్ట వహించిన వైశాఖ శుద్ధ దశమి రోజున శ్రీ స్వామి వారు దీక్ష బంధనాలంకారంలో కొలువై భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు ఇందుకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి భక్తులు స్వామివారి మాలా దీక్ష ఆదరణ పొంది 32 రోజులు పాటు నిష్టాగరిష్టులై స్వామివారి నామార్చనతో ఎంతో నియమ నిబంధనలతో దీక్షను పొందిన భక్తులకు నేడు స్వామి వారు దీక్షాబంధన అలంకారంలో దర్శనమిచ్చారు

**సింహాసనాసీనులైన శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి వారు**

వైశాఖ శుద్ధ దశమి నాడు స్వామి వారు సజీవ సమాధినిష్ఠ వహించిన పవిత్ర దినము నాడు మఠాధిపతులు శ్రీ శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారు సింహాసనాసీనులై భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు మాలా దీక్షపరులకు స్వామివారు మాల విరమణ చేసి స్వామివారి ఆశీర్వచనములు కలిగేలా దీవించారు

**నేడే బ్రహ్మరథోత్సవం**

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురు పూజ మహోత్సవాల్లో భాగంగా నేడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి బ్రహ్మరథోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరుగుతుంది భక్తులు స్వామివారి రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు

**పటిష్టమైన పోలీస్ బందోబస్తీ**

ఆరాధన గురుపూజ మహోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మఠాధిపతులు శ్రీ వీరధర్మల వెంకటాద్రి స్వాముల వారి అనుమతులతో మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారి ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ సీఐ శివశంకర్ ఎస్సై శివప్రసాద్ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో దర్శనం కలిగేలాగా చర్యలు చేపట్టారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )